http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 14 ఫిబ్రవరి 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828






# అప్పుల కుప్పగా తెలంగాణ

- పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్
- తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు
- విభజన నాటికి తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉందన్న నిర్మలా సీతారామన్
- ఆ తర్వాత అప్పుల్లో కూరుకుపోయిందన్న కేంద్ర ఆర్థిక మంత్రి
- బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరగలేదని స్పష్టీకరణ
- కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపదు




3

*తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం .. ఇప్పుడు అప్పుల కుప్పగా మార్చారు' తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన నాటికి తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉందని, ఆ తర్వాత అప్పుల్లో కూరుకుపోయిందని తెలిపారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపదని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని విపక్షాలు చేస్తున్న విమర్శలపై ఆమె స్పందించారు.*



# అలా చేస్తే ఊరుకునేది లేదు


- బండి సంజయ్ స్ట్రాంగ్ వార్నింగ్
- మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం
- ఈ విషయం తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వంపై నెట్టాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ మూర్ఖత్వం
- బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి రేవంత్ ప్రభుత్వానికి లేదని తేటతెల్లమైంది
- కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరింత అన్యాయం చేస్తోంది
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడం తథ్యం

కరీంనగర్

సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్పిస్తే ఆమోదించే ప్రసక్తే లేదని చెప్పారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వంపై నెట్టాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ మూర్ఖత్వమని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి రేవంత్ ప్రభుత్వానికి లేదని - మిగతా3లో

# భవిష్యత్తు ఇక ఏఐదే

- భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దే
- హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయి..
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు
- హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణం
- తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుంది
- ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుంది
- తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు




హైదరాబాద్

మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత - మిగతా3లో

# పింక్ బుక్‌లో రాస్తున్నాం.. ఇంతకింత చెల్లిస్తాం



- రైతు డిక్లరేషన్ పై నిలదీస్తారని రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారు
- లెక్కలు ఎలా రాయాలో మాకూ తెలుసు.. మీ లెక్కలు తీస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది
- పోస్టు చేసిన మరుసటి నాడే ఇంటికి పోలీసులు వచ్చి వేధిస్తున్నారు

జనగామ

పింక్ బుక్‌లో అన్ని రాసుకుంటున్నాం.. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంతకింత చెల్లిస్తామంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. లెక్కలు ఎలా రాయాలో మాకూ తెలుసు.. మీ లెక్కలు తీస్తాం.. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రైతు డిక్లరేషన్‌పై నిలదీస్తారని రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారు. సామాజిక మాధ్యమాల్లో చిన్న విమర్శ చేసినా సీఎం రేవంత్ భయపడుతున్నారు. పోస్టు చేసిన మరుసటి నాడే ఇంటికి పోలీసులు వచ్చి వేధిస్తున్నారు. - మిగతా3లో



# సరిహద్దుల్లో మరోసారి రెచ్చిపోయిన పాక్ సైన్యం

- తగిన శాస్తి చేసిన భారత్..
- ఎల్ ఓసి వద్ద బుధవారం సాయంత్రం పాకిస్తాన్ సైన్యం కాల్పుల విరమణ ఉల్లంఘన
- రౌండ్లు కాల్పులు జరుపుతూ కవ్వింపు చర్యలకు పాల్పడటంతో.. అందుకు ధీటుగా బదులిచ్చిన భారత బలగాలు
- మన దేశ సైన్యం శత్రువుల కాల్పులను సమర్థంగా తిప్పికొట్టంతో కాల్పులు ఆపిన దాయాది సైన్యం

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

- రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ
- ఇటీవల సీఎం పదవికి బీరెన్‌సింగ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.
- మణిపూర్ అల్లర్లు రెండు జాతుల మధ్య రేగిన వైరం..
- యావత్ ప్రపంచం దృష్టి నిలిపేలా హింసకు మూల కారణమైన కుకీ, మైతేయ్ తెగల మధ్య వైరం



# సరిహద్దుల్లో మరోసారి రెచ్చిపోయిన పాక్ సైన్యం



నియంత్రణ రేఖ (ఎల్ఓసి) వద్ద పాకిస్థాన్ మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ (ఎల్ఓసి) వద్ద బుధవారం సాయంత్రం పాకిస్తాన్ సైన్యం కాల్పుల విరమణను ఉల్లంఘించింది. పాకిస్తాన్ సైన్యం వరసగా అనేక రౌండ్లు కాల్పులు జరుపుతూ కవ్వింపు చర్యలకు పాల్పడటంతో.. భారత బలగాలు కూడా అందుకు ధీటుగా బదులిచ్చాయి. మన దేశ సైన్యం శత్రువుల కాల్పులను సమర్థంగా తిప్పికొట్టంతో దాయాది సైన్యం నుంచి కాల్పులు ఆగిపోయాయి. శత్రుసైన్యం తోకముడుచుకుని పారిపోయింది.

**సరిహద్దుల్లో నిఘా కఠినతరం..**

ఫిబ్రవరి 25, 2021న భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధరించినప్పటి నుంచి సరిహద్దుల్లో దాడులు తగ్గాయి. ఈ సంవత్సరంలో దాయాది సైన్యం కాల్పుల విరమణను ఉల్లంఘించడం ఇదే తొలిసారి. ఈ ఘటన తర్వాత సరిహద్దుల్లో నియంత్రణ రేఖ వద్ద ఉద్రిక్తత పెరిగింది. భారత సైన్యం కూడా నిఘాను కఠినతరం చేసింది. శత్రు సైన్యానికి తగిన బుద్ధి చెప్పేందుకు వీలుగా సరిహద్దులో భద్రతా ఏర్పాట్లను సైన్యం బలోపేతం చేస్తోంది.

**పాక్ సేనకు భారీ ప్రాణ నష్టం..**

భారత సైనికులను లక్ష్యంగా చేసుకోవడానికి ఉగ్రవాదులు ముళ్ల తీగల కంచె దగ్గర ఐఈడీని అమర్చారని వర్గాలు తెలిపాయి. పూంచ్ సెక్టార్‌లోని ఎల్ఓసీ వద్ద జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడులో ఒక సైనికుడు గాయపడ్డాడని వర్గాలు తెలిపాయి. తాజాగా పాక్ బలగాలకు దుశ్చర్యకు ప్రతిగా భారత సైన్యం బదులిచ్చి దాయాది సైన్యానికి భారీ నష్టం కలిగించి చెమటలు పట్టించింది. అంతేకాదు.. శత్రుసైన్యం వైపు పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోనట్లు వార్తలు వస్తున్నాయి.

**వారంలోనే పలుమార్లు దాడి..**

గత వారం రోజుల్లో పాకిస్తాన్ వైపు నుంచి ఇలాంటి సంఘటనలు చాలా వెలుగులోకి వచ్చాయి. ఫిబ్రవరి 8న, రాజౌరిలో ఎల్ఓసీ వద్ద గస్తీ తిరుగుతున్న సైనికులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపగా భారత సైనికులు తగిన బుద్ధి చెప్పారు. ఇంకా రాజౌరిలోని నౌషెరా సెక్టార్‌లో స్నిపర్ కాల్పులు జరపడంతో ఒక ఆర్మీ సైనికుడు గాయపడ్డాడు. బుధవారం ఫిబ్రవరి 12న జమ్మూలోని అఖ్నూర్ ఎల్ఓసీ సమీపంలో ఉగ్రవాదులు ఐఈడీని అమర్చి పేల్చారు. ఈ దాడిలో ఒక భారత కెప్టెన్ సహా ఇద్దరు సైనికులు అమరులయ్యారు. ఒక సైనికుడు గాయపడ్డాడు. ఒక పక్క పాకీ ఆర్మీ వరస దాడులు చేస్తుంటే.. మరో పక్క ఉగ్రవాదులు చొరబాటు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో పాకిస్థన్ కుట్రలను నిలువరించేందుకు భారతసైనికులు నిఘా కఠినతరం చేశారు.

## ఫాస్ట్‌ట్యాగ్ కొత్త రూల్స్..

# ఆలస్యమైతే డబుల్ ఛార్జ్




టోల్ గేట్ వద్ద వేచి ఉండాల్సిన సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో 'నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా' ఫాస్ట్‌ట్యాగ్ ప్రవేశపెట్టింది. ఇప్పుడు తాజాగా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫాస్ట్‌ట్యాగ్ బ్యాలెన్స్ ధ్రువీకరణకు సంబంధించి ముఖ్యమైన మార్పులతో కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇవి ఫిబ్రవరి 17 నుంచి అమల్లోకి వస్తాయి. కొత్త మార్పులు టోల్ లావాదేవీలను క్రమబద్ధీకరించడానికి మాత్రమే కాకుండా.. మోసపూరిత కార్యకలాపాలను తగ్గించడానికి రూపొందించారు. కొత్త నియమాలను పాటించడం వల్ల వాహన వినియోగదారుడు జరిమానాల నుంచి తప్పించుకోవచ్చు. టోల్‌ల ద్వారా సజావుగా ముందుకు సాగిపోవచ్చు.

**ఫాస్ట్‌ట్యాగ్ నిబంధనలలో మార్పులు**

60 నిమిషాల విండో: టోల్ ప్లాజాకు చేరుకోవడానికి ముందు ఫాస్ట్‌ట్యాగ్ 60 నిమిషాల కంటే ఎక్కువ కాలం ఫాస్ట్‌ట్యాగ్ బ్లాక్‌లిస్ట్‌లో ఉంటే.. అది తెలుసుకున్న తరువాత 10 నిమిషాల పాటు బ్లాక్‌లిస్ట్‌లోనే కొనసాగితే.. లావాదేవీలు రిజెక్ట్ అవుతాయి.

డబుల్ ఫెనాల్టీ: టోల్ ప్లాజాకు చేరుకున్నప్పుడు ఫాస్ట్‌ట్యాగ్ బ్లాక్‌లిస్ట్‌లో ఉండి.. లావాదేవీ రిజెక్ట్ అయితే.. మీరు చెల్లించాల్సిన టోల్ ఛార్జ్ కంటే రెట్టింపు చెల్లించాల్సి ఉంటుంది.

గ్రేస్ పీరియడ్: డబుల్ పెనాల్టీని నివారించడానికి వినియోగదారులు ట్యాగ్ చదివిన 10 నిమిషాలలోపు వారి ఫాస్ట్‌ట్యాగ్ ని రీఛార్జ్ చేసుకోవచ్చు.

ఉదాహరణలకు మీరు టోల్ చేరుకోవడానికి ముందే మీ ఫాస్ట్‌ట్యాగ్ బ్లాక్‌లిస్ట్ అయితే.. దానిని తెలుసుకున్న తరువాత కూడా టోల్ గుండా వెళ్తే.. లావాదేవీలు రిజెక్ట్ అవుతాయి. అప్పుడు డబుల్ టోల్ ఛార్జ్ చెల్లించాలి. అలా కాకుండా.. మీ ఫాస్ట్‌ట్యాగ్ బ్లాక్‌లిస్ట్‌లో ఉన్నప్పటికీ, ట్యాగ్ చదవడానికి 60 నిమిషాల ముందు లేదా అది చదివిన 10 నిమిషాలలోపు (మొత్తం 70 నిమిషాల్లో) మీరు దానిని రీఛార్జ్ చేస్తే లావాదేవీలు సక్సెస్ అవుతాయి. ఎలాంటి జరిమానాలు చెల్లించాల్సిన అవసరం లేదు.

టోల్ ప్లాజాలో ఎక్కువ టోల్ ఫీజు చెల్లించకుండా తప్పించుకోవాలంటే.. టోల్ ప్లాజాలను చేరుకునే ముందు మీ ఫాస్ట్‌ట్యాగ్ బ్యాలెన్స్ తగినంత ఉండేలా చూసుకోవాలి. బ్లాక్‌లిస్టింగ్ వంటివి నివారించుకోవడానికి కేవైసీ వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలి.

**హైవేపై అన్‌లిమిటెడ్ టోల్ పాస్‌లు**

వాహనదారులకు ఉపశమనం కలిగించడానికి.. టోల్ వసూళ్లలో సరళీకరణను సాధించడానికి కేంద్రం టోల్ పాస్‌ల జారీలో కొత్త విధానం తీసుకురానుంది. ఇందులో వార్షిక టోల్ పాస్‌లు, లైఫ్ టైం టోల్ పాస్‌లు జారీ చేయడానికి సంకల్పించింది. వార్షిక ప్లాన్ కింద ఏడాది 3000 రూపాయలు, లైఫ్ టైం టోల్ పాస్ (15 సంవత్సరాలు) కోసం రూ. 30,000 చెల్లించాల్సి ఉంటుందని రోడ్డు రవాణా %ు% రహదారుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం 340 రూపాయలకు నెలవారీ టోల్ పాస్ అందుబాటులో ఉంది. ఈ లెక్కన తీసుకుంటే ఏడాదికి రూ. 4080 చెల్లించాలి. కానీ ఏడాదికి టోల్ పాస్ తీసుకుంటే.. 1080 రూపాయలు ఆదా చేయవచ్చు. వార్షిక, లైఫ్ టైం పాస్‌లు ప్రస్తుత ఫాస్ట్‌ట్యాగ్ వ్యవస్థలో చేర్చనున్నారు. కాబట్టి దీనికోసం ప్రత్యేకించి డాక్యుమెంటేషన్ అవసరం లేదు. ఈ టోల్ పాస్ వ్యవస్థను త్వరలోనే తీసుకురానున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. వార్షిక టోల్ పాస్ లేదా జీవిత కాల టోల్ పాస్ అనేది ఒక టోల్ గేటుకు మాత్రమే వర్తిస్తుందా? లేక అన్ని చోట్లా పనిచేస్తుందా? అనే వివరాలు తెలియాల్సి ఉంది.

# కమల్ హాసన్‌తో డీసీఎం భేటీ!



చెన్నై : మక్కల్ నీది మయ్యం అధ్యక్షుడు, ప్రముఖ నటుడు కమల్ హాసన్‌కు రాజ్యసభ సీటు దాదాపూ ఖరారైనట్లే తెలుస్తోంది. అందుకు ఊతం ఇచ్చేలా తమిళనాడు అధికార పార్టీ డీఎంకే నేత, డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ గురువారం కమలహాసన్‌తో భేటీ అయ్యారు. తమిళనాడులో అధికార పార్టీ డీఎంకే కమల్ హాసన్‌ను రాజ్యసభకు నామినేట్ చేయనుందంటూ స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. బుధవారం కమల్ హాసన్ నివాసానికి రాష్ట్రమంత్రి పీకే శేఖర్ బాబు వెళ్లారు. ఆ భేటీని ఎంఎన్ఎం పార్టీ ఎక్స్ వేదికగా ప్రస్తావించింది. దీంతో రాజ్యసభకు కమల్ హాసన్ ప్రచారం జోరందుకుంది. ఈ తరుణంలో కమల్ హాసన్‌తో ఉదయనిధి స్టాలిన్ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. కమల్‌తో భేటీ అనంతరం, ఉదయనిధి స్టాలిన్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'మేం ఈరోజు మక్కల్ నీది మయ్యం నాయకుడు కమల్ హాసన్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశాం. మమ్మల్ని హృదయపూర్వకంగా స్వాగతించినందుకు, రాజకీయాలు, సినిమాతో పాటు వివిధ రంగాలపై అభిప్రాయాలను పంచుకున్నందుకు నా కృతజ్ఞతలు'అని ట్వీట్‌లో పేర్కొన్నారు. 2024లో తమ ఎన్నికల ఒప్పందంలో భాగంగా హాసన్‌కు రాజ్యసభ సీటు ఇస్తామని డీఎంకే హామీ ఇచ్చినట్లు సమాచారం. మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కానీ తమిళనాడులో డీఎంకే నేతృత్వంలోని ఇండియా కూటమికి మద్దతు ఇచ్చింది. గతేడాది మార్చిలో కమల్ హాసన్ డీఎంకే ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయంను సందర్శించారు. అక్కడ డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో ఒప్పందంపై సంతకం చేశారు. డీఎంకే నేతృత్వంలోని కూటమితో పొత్తు పెట్టుకోవాలనే తన నిర్ణయం వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాల దృష్ట్యానే జరిగిందని కమల్ హాసన్ స్పష్టం చేశారు. 'నేను ఈ ఎన్నికల్లో పోటీ చేయబోవడం లేదు. కానీ ఈ ఇండియా కూటమికి మా పూర్తి మద్దతు ఉంటుంది. ఎందుకంటే ఇది ఒక పదవి కోసం కాదు, దేశం కోసం'అని ఆ సమయంలో వ్యాఖ్యానించారు. ఒప్పందం ప్రకారం, తమిళనాడు, పుదుచ్చేరిలో డీఎంకే నేతృత్వంలోని కూటమి తరపున లోక్‌సభ ఎన్నికలకు కమల్ హాసన్ ప్రచారం చేశారు. ప్రతిగా 2025లో డీఎంకే కోటా నుండి రాజ్యసభ నామినేట్ చేయనుంది. డీఎంకే, ఏఐఏడీఎంకే, పీఎంకే సభ్యులతో సహా కనీసం ఆరుగురు రాజ్యసభ ఎంపీల పదవీకాలం జూన్ 2025 నాటికి ముగియనుంది. అందుకే డీఎంకే పార్టీ ఇప్పుడు కమల్ హాసన్‌ను రాజ్యసభకు నామినేట్ చేసేందుకు సిద్ధమైంది.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన



మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల సీఎం పదవికి బీరెన్‌సింగ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. గత రెండేళ్లుగా తీవ్ర అశాంతి నెలకొన్న బీజేపీ పాలిత మణిపూర్‌లో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఆదివారం రాజీనామా చేయడంతో రాజకీయంగా అనిశ్చితి ఏర్పడింది. మణిపూర్ అల్లర్లు రెండు జాతుల మధ్య రేగిన వైరం.. ఎంతటి హింసకు దారి తీసిందో అంతా చూశాం. ఇప్పటికీ ఇదే విషయంలో మణిపూర్ రగులుతూనే ఉంది. ఈ హింసకు మూల కారణమైన కుకీ, మైతేయ్ తెగల మధ్య వైరం ఇప్పుడు యావత్ ప్రపంచం దృష్టి నిలిపేలా చేసింది. అయితే, ఈ అల్లర్ల వెనుక సీఎం బీరేన్ సింగ్ ఉన్నారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఎట్టకేలకు మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్. బీరేన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. దాదాపు రెండేళ్లనాడు హత్యలూ, అత్యాచారాలూ, గృహదహనాలతో అట్టుడికి ప్రపంచవ్యాప్తంగా మన దేశ పరువు ప్రతిష్ఠలను మంటగలిపిన ఆ రాష్ట్రం 649 రోజులైనా ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. 2023 మే 3న రాష్ట్రంలో ప్రధాన తెగలైన మెయితీలకూ, కుకీలకూ మధ్య రాజుకున్న ఘర్షణలు చూస్తుండ గానే కార్చిచ్చులా వ్యాపించగా అధికారిక లెక్కల ప్రకారమే 260 మంది ప్రాణాలు కోల్పోయారు. 60,000 మంది ఇప్పటికీ తమ స్వస్థలాలకు వెళ్లలేక సహాయ శిబిరాల్లో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. భద్రతా బలగాల పహారా కొనసాగుతున్నా మెయితీలు, కుకీలు ఒకరి ప్రాబల్య ప్రాంతాల్లోకి మరొకరు ప్రవేశించే సాహసం చేయటం లేదు. అందువల్ల నిరుపేదల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింది. మణిపూర్ హింసాకాండ సాధారణమైనది కాదు. అనేకచోట్ల మహిళలను వివస్త్రలను చేసి, వారిపై అత్యాచారాలకు పాల్పడిన ఉదంతాలు దిగ్భ్రాంతికి గురిచేశాయి.

## అమెరికాలో కోడిగుడ్ల తీవ్ర కొరత..

## మూడింతలు పెరిగిన ధర

**గత ఏడాది జనవరిలో 2.52 డాలర్లుగా ఉండగా 7.34 డాలర్లకు పెరిగిన ధర**

**చాలా స్టోర్లలో లిమిటెడ్ స్టాక్, నో స్టాక్ బోర్డుల దర్శనం**

**బర్డ్ ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలో గత డిసెంబర్‌లో 2.3 కోట్ల కోళ్లను వధించిన అమెరికా**

అమెరికాలో కోడిగుడ్ల కొరత తీవ్రంగా ఉండటంతో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ధరలు 15 శాతం పెరిగాయని, రానున్న రోజుల్లో మరో 20 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కోడిగుడ్ల కొరత కారణంగా చాలా స్టోర్లలో 'లిమిటెడ్ స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయి. కొన్ని స్టోర్లలో అయితే, 'నో స్టాక్' బోర్డులు కూడా కనిపిస్తున్నాయి. కొనుగోలుదారులకు ఒక్కొక్కరికి రెండు లేదా మూడు కోడిగుడ్ల ట్రేలను మాత్రమే విక్రయిస్తున్నారు. అమెరికా వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం, బర్డ్ ఫ్లూ వ్యాప్తి కారణంగా గత ఏడాది డిసెంబర్ నెలలో సుమారు 2.3 కోట్ల కోళ్లను వధించారు. గత ఏడాది జనవరిలో ఒక కోడిగుడ్డు ధర 2.52 డాలర్లు ఉండగా, డిసెంబర్ నాటికి అది 4.15 డాలర్లకు పెరిగింది. ప్రస్తుతం ఆ ధర 7.34 డాలర్లకు చేరుకుందని అమెరికా లేబర్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. కోడిగుడ్ల ధర 45 ఏళ్ల గరిష్ఠ స్థాయికి చేరుకుందని సమాచారం. గుడ్ల ఉత్పత్తి తగ్గడంతో ధరలు పెరుగుతున్నాయి. దీంతో వినియోగదారులు ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ కారణంగానే స్టోర్లలో 'నో స్టాక్' లేదా 'లిమిటెడ్ స్టాక్' బోర్డులు కనిపిస్తున్నాయి. కోడిగుడ్ల కొరత, ధరల పెరుగుదల హోటల్స్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. చాలా రెస్టారెంట్లు గుడ్డుతో చేసే వంటకాలపై 50 శాతం అదనపు ఛార్జీని విధిస్తున్నాయి

## కుంభమేళకు హెలికాప్టర్ సేవలు



లక్నో : మహాకుంభమేళా ఈ సారి కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు కోట్ల సంఖ్యలో వెళు_న్నారు. ఇప్పటికే దాదాపు 42 కోట్ల మంది కుంభమేళాలో పాల్గొని.. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు సమాచారం. అయితే.. దేశవిదేశాల నుంచి భక్తులు కుంభమేళాలో పాల్గొనేందుకు వస్తుండటంతో.. ఉత్తరప్రదేశ్‌కు వెళ్లే దారులన్నీ వాహనాలతో నిండిపోయాయి. కొన్ని చోట్ల అయితే.. వంద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ముందుకు వెళ్లే పరిస్థితి లేదని.. దాదాపు 300 కిలో మీటర్లు ట్రాఫిక్ జామ్ అవ్వడంతో.. చాలా మందిని వెనక్కి వెళ్లిపోవాల్సిందిగా భక్తులకు పోలీసులు సూచినలు చేస్తున్న వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అంత భారీ ఎత్తున్న భక్తులు కుంభమేళా కోసం వెళ్తున్నారు.చాలా మంది మార్గమధ్యలోనే ట్రాఫిక్‌లో గంటల తరబడి ఇరుక్కుపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త ఆలోచనతో ముందుకు వచ్చింది. ప్రయాగ్‌రాజ్ ఏయిర్ పోర్టు నుంచి త్రివేణి సంగమం వరకు హెలికాప్టర్ సేవలు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ ఎకో టూరిజం డెవలప్‌మెంట్ బోర్డు, ఫ్లై ఓలా భాగస్వామ్యంతో ఈ హెలికాప్టర్ సేవలు ప్రారంభించారు. విమానం ద్వారా.. ప్రయాగ్‌రాజ్‌కు చేరుకునే భక్తులు.. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా త్రివేణి సంగమానికి చేరుకోవడానికి వీలు లేకపోవడంతో హెలికాప్టర్ సేవలు ప్రారంభించారు. రోడ్డు మార్గంలో వెళ్తే.. ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ కారణంగా గంటలకు గంటల సమయం పడుతోంది.ప్రయాగ్‌రాజ్ నుంచి నేరుగా త్రివేణి సంగమం వరకు ఏర్పాటు చేసిన ఈ హెలికాప్టర్ సేవలు మాత్రం చాలా ఖర్చుతో కూడుకున్న అంశం. ఎయిర్‌పోర్టులో దిగి 23.7 కిలో మీటర్ల దూరంలో ఉన్న త్రివేణి సంగమానికి హెలికాప్టర్‌లో డైరెక్టుగా వెళ్లాలంటే.. ఒక్కో ప్రయాణికుడు రూ.35 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఇందులోనే హెలికాప్టర్ ఛార్జీ, బోట్ ట్రాన్స్‌పోర్ట్, ఇతర సేవలు కూడా ఇస్తారు. ఈ హెలికాప్టర్ సేవలు ఉపయోగించుకోవాలంటే ముందుగానే ఫ్లై ఓలా వెబ్‌సైట్‌లో టిక్కెట్లు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే.. ఈ సేవలు అప్ అండ్ డౌన్ ఉంటాయి. రూ.35 వేలతో టిక్కెట్ బుక్ చేసుకుంటే.. ఎయిర్ పోర్ట్ నుంచి త్రివేణి సంగమానికి తీసుకెళ్లి.. పుణ్యస్నానాలు ఆచరించి, ఇతర కార్యక్రమాలు ముగించుకున్న తర్వాత తిరిగి ఎయిర్ పోర్ట్‌కు తీసుకెళ్తారు.ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాలు ఆచరించేందుకు పలు ఘాట్లు ఉన్నప్పటికీ భక్తులు ఎక్కువగా త్రివేణి సంగమంలోనే పుణ్యస్నానాలు ఆచరించేందుకు మక్కువ చూపుతున్నారు. అందుకు కారణం ఏంటంటే.. మూడు నదులు(గంగా, యమునా, సరస్వతి) కలిసే ప్రదేశాన్నే త్రివేణి సంగమం అంటారు. హిందూ ధర్మ ఆచారం ప్రకారం సాగర మథనం జరిగిన సమయంలో ఇదే ప్రదేశంలో అమృతం వచ్చినట్లు భక్తులు విశ్వసిస్తారు. ఆ కారణంగానే ఇక్కడ పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు...

# అప్పుల కుప్పగా తెలంగాణ



**ఢిల్లీ:** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం .. ఇప్పుడు అప్పుల కుప్పగా మార్చారు' తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన నాటికి తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉందని, ఆ తర్వాత అప్పుల్లో కూరుకుపోయిందని తెలిపారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపదని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని విపక్షాలు చేస్తున్న విమర్శలపై ఆమె స్పందించారు. అని రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మాట్లాడారు. నిర్మల సీతారామన్ ఇంకా ఏమన్నారంటే?

'ఏపీ విభజన సమయంలో తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉంది. కానీ ఇప్పుడు అది అప్పుల కుప్పగా తయారైంది. నేను ఏ పార్టీని తప్పుబట్టడం లేదు. ఇందిరాగాంధీ గెలిచిన మెదక్ నియోజకవర్గంలో తొలుత రైల్వే స్టేషన్‌ను మోదీ ప్రభుత్వమే ఏర్పాటు చేసింది. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరించింది మోదీ ప్రభుత్వమే. ఎరువుల ఉత్పత్తిలో రికార్డు స్థాయిలో 12.7 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని పెంచాం. నిజామాబాదులో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన ఘనత ప్రధానిదే. అత్యద్భుతమైన పసుపు పండే ప్రాంతం నిజామాబాద్. తెలంగాణకు చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం జహీరాబాద్‌లో పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సరైన ప్రాధాన్యత దక్కిందని ఆమె అన్నారు. బడ్జెట్‌లో బీహార్‌తో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారనడం సరికాదని ఆమె అన్నారు. తెలంగాణకు కూడా నిధులు ఇచ్చామని తెలిపారు. తెలంగాణకు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఇచ్చామని ఆమె వెల్లడించారు. దివంగత ఇందిరా గాంధీ తెలంగాణలోని మెదక్ నుండి పోటీ చేసి గెలిచారని, కానీ అక్కడ రైల్వే స్టేషన్‌ను ఏర్పాటు చేసింది ప్రధాని నరేంద్రమోదీ అని ఆమె అన్నారు. సమ్మక్క సారక్క, రామగుండం ప్లాంట్, పసుపు బోర్డు తెలంగాణకు ప్రాధాన్యతాంశాలని ఆమె పేర్కొన్నారు. పసుపు బోర్డును ఇచ్చింది ప్రధాని మోదీయే అని ఆమె అన్నారు.

వరంగల్‌లో పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం, బీబీనగర్‌లో ఎయిమ్స్, 2605 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం, భారత్ మాల కింద నాలుగు గ్రీన్ కారిడార్లు, రైల్వేల అభివృద్ధి కోసం తెలంగాణకు రూ.5337 కోట్ల బడ్జెట్ కేటాయింపు, ఏరుపాలెం నంబూరు మధ్య , మల్కాన్ గిరి పాండురంగాపురం మధ్య 753 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్ నిర్మాణం,ఐదు కొత్త వందేభారత్ ట్రైన్ల కేటాయింపు, 40రైల్వే స్టేషన్స్ రీడెవలప్, పీఎం ఆవాస్ అర్బన్ కింద రెండు లక్షల ఇళ్ల నిర్మాణం స్వచ్ఛ భారత్ మిషన్ కింద 31 లక్షల టాయిలెట్ల నిర్మాణం, జల్‌జీవన్ మిషన్ కింద 38 లక్షల నల్ల కనెక్షన్లు, 82 లక్షల ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డుల మంజూరు, 199 జనఔషది కేంద్రాలను ఏర్పాటు..ఇలా చెప్పుకుంటూ పోతే అనే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాము' అని వ్యాఖ్యానించారు.

# భవిష్యత్తు ఇక ఏఐదే

-మొదటిపేజీ తరువాయి

కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు. ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఈ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతోపాటు మెంటార్‌షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్ తో ఎంవోయూ కుదుర్చుకుంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ లో తమ క్యాంపస్ ను విస్తరించింది. గచ్చిబౌలిలో 1.1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన ప్రమాణాలతో కొత్త భవనం నిర్మించింది. అందులో 2,500 మంది ఉద్యోగులకు సరిపడే సదుపాయాలున్నాయి. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ మరో కీలక నిర్ణయం ప్రకటించింది.తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 1.2 లక్షల మందికి పైగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శిక్షణను అందించేందుకు మూడు కొత్త ప్రోగ్రాంలను ప్రకటించింది. వీటిద్వారా దాదాపు 50 వేల మందికి విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. ఇది కాకుండా ఏఐ-ఇండస్ట్రీ ప్రో పేరుతో మరో కార్యక్రమాన్ని చేపడుతుంది. రాష్ట్రమంతటా 20,000 మంది పరిశ్రమల నిపుణులకు నైపుణ్యాలను నేర్పించనుంది. దీనికితోడు ఎఐ-గవర్న్ ఇనీషియేటివ్ పేరుతో రాష్ట్రంలోని దాదాపు 50 వేల మంది ప్రభుత్వ అధికారులకు ఎఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టివిటీ వంటి కీలకమైన రంగాలలో శిక్షణ ఇవ్వనుంది.తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ లో ఎఐ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ స్థాపించనుంది. ఎఐ నాలెడ్జ్ హబ్‌తో పాటు ఎఐ అభివృద్ధికి క్లౌడ్-ఆధారిత మౌలిక సదుపాయాలు ఇందులో ఉంటాయి. రాష్ట్రంలో వేలాది మంది ఉద్యోగులకు ఉపయోగపడేలా రీసేర్చ్, కేస్ స్టడీస్, ఉత్తమ పరిశోధన పద్ధతులు అందుబాటులో




ఉంచుతుంది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధితో పాటు రాష్ట్రంలో హైపర్ స్కేల్ ఎఐ డేటా సెంటర్లలో తన పెట్టుబడులను రెట్టింపు చేస్తామని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. రాబోయే సంవత్సరాల్లో వీటికి అదనంగా రూ. 15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. దీంతో హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ కు అతిపెద్ద డేటా హబ్ గా అవతరించనుంది. ఈ ప్రణాళికలకు సంబంధించి మైక్రోసాఫ్ట్ కంపెనీ -రేవంత్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ ప్రతినిధులను అభినందించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

**15 వేల కోట్లతో అభివృద్ధి**

హైదరాబాద్ ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం రూ.15 వేల కోట్లతో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గురువారం నాడు గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ నూతన భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డితో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రసంగించారు.మెట్రో రైలు విస్తరణ, రీజనల్ రింగురోడ్డు, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, విద్యుత్తు వాహనాల ఉత్పత్తి కేంద్రంగా, క్వాంటమ్ ఇంజనీరింగ్, బయో ఇన్ఫర్మేటిక్స్ రంగాలతో పాటు మూసీ పునరుజ్జీవన పథకం ద్వారా ఈ నగరం సుస్థిరాభివృద్ధికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకెళ్తోందని శ్రీధర్ బాబు చెప్పారు. మైక్రోసాఫ్ట్ సంస్థతో హైదరాబాద్ అనుబంధం మూడు దశాబ్దాల నాటిదని, తాజాగా 11 లక్షల చదరపు అడుగుల విస్త్రీర్ణంలో నూతన భవనం నిర్మించడం ద్వారా తన అంకితభావాన్ని చాటుకుందని ఆయన ప్రశంసించారు. రూ.15 వేల కోట్ల పెట్టుబడితో భారీ ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తోందని ఆయన తెలిపారు. దేశంలోనే హైదరాబాద్ ను అతిపెద్ద డేటా సెంటర్ల హబ్ గా మారుస్తోందని మంత్రి శ్రీధర్ బాబ కొనియాడారు.ఏఐ సిటీలో తమ కృత్రిమ మేధ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ ప్రకటించడం తమ ప్రభుత్వ విశ్వసనీయతకు నిదర్శనమని మంత్రి చెప్పారు. సాంకేతిక దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, అడోబ్ సీఈఓ శాంతను నారాయణ్ లను ప్రపంచ టెక్నాలజీకి అందించిన ఘనత ఈ నగరానిదే అని చెప్పుకొచ్చారు. నూతన ఆవిష్కరణలకు మూలస్థంభంగా హైదరాబాద్ మహా నగరం స్థానం సంపాదించుకుంది. ప్రపంచంలోని ప్రతి మూలన జరుగే సాంకేతిక విప్లవానికి భాగ్య నగరం ఏదో రకంగా భాగస్వామిగా ఉంటోందని అన్నారుఇక్కడితో తమ ప్రభుత్వం సంతృప్తి చెందడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక ఆరంభం మాత్రమే కాదని.. సుధీర్ఘ ప్రస్థానానికి రహదారులు వేస్తున్నామని చెప్పుకొచ్చారు. 52 ప్రపంచస్థాయి పరిశోధన కేంద్రాలు, 30కి మించిన విశ్వవిద్యాలయాలు, 6 సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సులు, 60 లక్షల మంది ఉత్సాహం ఉరకలెత్తే శ్రామికశక్తితో హైదరాబాద్ అభివృద్ధి లో పరుగులు తీస్తుందని తెలిపారు. 90 లక్షల ఇళ్లను డిజిటల్ కనెక్టివిటిలోకి తీసుకొస్తున్నాస్తున్నాం అని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు

# రుణం కట్టలేదని.. ఇంత దారుణమా..

**హైదరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో కామెంట్స్ చేశారు. అన్నదాత రుణం కట్టలేదని బ్యాంక్ సిబ్బంది అతని పట్ల దారుణంగా వ్యవహరించారని.. రుణం కట్టలేదని.. ఇంత దారుణమా.. అంటూ కేటీఆర్ మండిపడ్డారు. నాటి కాంగ్రెస్ పాలనలో.. అన్నదాతలు అప్పు కట్టలేదని.. ఆడబిడ్డల పుస్తెలు లాక్కెళ్లే దుస్థితి అని.. ఇప్పుడు రైతుల ఇళ్ల దర్వాజాలు, కరెంట్ మోటర్లు, స్టార్టర్లు తీసుకెళ్లే దైన్యస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. మళ్లీ ఆనాటి దృశ్యాలు కళ్లముందుకు తెచ్చిందని కేటీఆర్ అన్నారు. కష్టాల్లో ఉన్న పాడి రైతు లోన్ కట్టలేదని.. ఏకంగా ఆ ఇంటికి ఉన్న గేటును బ్యాంక్ సిబ్బంది ఎత్తుకెళ్లారని.. మరి రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని.. మాటతప్పిన ముఖ్యమంత్రిపై చర్య తీసుకునే ధైర్యముందా అని ప్రశ్నించారు. రుణం తీర్చలేదని రైతుపై చూపిన ప్రతాపాన్ని.. రుణమాఫీ చేయని సీఎం రేవంత్ రెడ్డిపై చూపించగలరా.. అని అన్నారు. పేద రైతుకు ఒక న్యాయం..



పదవిలో ఉన్న వారికి మరో న్యాయమా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకోవాలని, రైతులు అంతా గమనిస్తున్నారని.. ఇలాంటి ఘోరాలను చూస్తూ ఊరుకోరని.. కాంగ్రెస్ నేతల్ని ఇంటి గేటు కూడా తొక్కనియ్యరని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

కాగా బ్యాంకులో తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని బ్యాంకు అధికారులు ఇంటి గేట్లు ఎత్తుకెళ్లిన ఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏడునూతులలో తండా మంజుల, మద్దెబోయిన ప్రేమలతలకు పాడిగేదెల కోసం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉన్న డీసీసీబీ రూ.8.72 లక్షల రుణం 2021 అక్టోబరులో ఇచ్చింది. ఒక్కో గ్రూపునకు ఐదుగురు చొప్పున రెండు గ్రూపుల్లో మొత్తం 10మంది తలా ఒక పాడిగేదె కొన్నారు. అయితే కొంత అప్పు కట్టినా రెండు గ్రూపులు కలిపి మొత్తం రూ.7 లక్షల బాకీ చెల్లించలేదు. వాస్తవానికి 2023లోనే ఈ రుణ వాయిదాలు పూర్తి కావాల్సి ఉంది. దీంతో బ్యాంకు అధికారులు లబ్ధిదారులకు 2023 అక్టోబరులో లీగల్ నోటీసులు పంపారు. ఎలాంటి స్పందన లేకపోవడంతో బుధవారం లబ్ధిదారుల ఇంటికి బ్యాంకు సిబ్బంది లీగల్ నోటీసులు ఇవ్వడానికి వె ళ్లారు. ఈ సందర్భంగా గట్టిగా అడగడంతో రూ.3 లక్షలు చెల్లించారు. అయితే రెండు రోజుల్లో మొత్తం చెల్లిస్తామన్నా వినకుండా బ్యాంకు సిబ్బంది తమ ఇంటి గేట్లు తీసుకెళ్లారని మద్దెబోయిన ప్రేమలత ఆరోపించారు. అయితే వారే తమ గేట్లు తీసుకెళ్లమన్నారని డీసీసీబీ కొడకండ్ల బ్రాంచ్ మేనేజర్ కళ్యాణి తెలిపారు.

## పింక్ బుక్‌లో రాస్తున్నాం.. ఇంతకింత చెల్లిస్తాం.

-మొదటిపేజీ తరువాయి

దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని పట్టుకొని రాహుల్ గాంధీ తిరుగుతారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా, మోసం" అని కవిత దుయ్యబట్టారు. "కేసీఆర్ హయాంలో గ్రామాల్లో నీళ్లు పారాయి నిధులు పారాయి. కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి భయపడి 2001లో ఆగమేఘాలపై దేవాదుల ప్రాజెక్టుకు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. కానీ ఉమ్మడి రాష్ట్రంలో ఆ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ దేవాదుల ప్రాజెక్టు పనులను చేయించారు. 95 పూర్తయిన సమ్మక్క, సారక్క బ్యారేజీ పనులను పూర్తి చేయలేని చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం. కేవలం 5 శాతం పనులను పూర్తి చేయలేని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వానిది. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదు?" అని కవిత నిలదీశారు. అవకాశవాదం కోసం కడియం శ్రీహరి పార్టీ మారారు. కడియం శ్రీహరిని ప్రజలు క్షమించే ప్రసక్తే లేదు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. న్యాయ వ్యవస్థపై మాకు సంపూర్ణ విశ్వాసం ఉంది. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్‌కు అనుకూలమైన తీర్పు వస్తుందన్న నమ్మకముంది. ఉప ఎన్నిక వస్తే అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తుంది. రూ. 2500 ఇవ్వకుండా, స్కూటీలు ఇవ్వకుండా ప్రభుత్వం మహిళలను వేధిస్తోంది. కళ్యాణ లక్ష్మీ, కేసీఆర్ కిట్‌లు మాయమయ్యాయి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి మానవత్వం లేదు.. కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం ఇవ్వాల్సిందే. ఆడ బిడ్డలను మోసం చేసిన మహమ్మారి కాంగ్రెస్ ప్రభుత్వం. విదేశీ విద్యా స్కాలర్ షిప్ నిధులు కూడా విడుదల చేయని దౌర్భాగ్య పరిస్థితి. ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బంది పెడుతుంది. రైతు భరోసా పేరిట రైతులను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారు. రుణమాఫీ అందరికీ కాలేదు.. కానీ పూర్తయిందని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం... సంక్రాంతి నుంచి సన్నబియ్యం ఇస్తామని చెప్పి ఇంకా ఇవ్వలేదు. కాంగ్రెస్ అబద్దాలను ప్రజల్లో ఎండగడతాం. తప్పకుండా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది" అని ఎమ్మెల్సీ కవిత ధీమా వ్యక్తం చేశారు.

## అలా చేస్తే ఊరుకునేది లేదు




-మొదటిపేజీ తరువాయి

తేటతెల్లమైందన్నారు. కరీంగనర్‌లో బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. బీసీల్లో ముస్లింలను చేర్చడంవల్ల బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు దక్కకుండా పోతాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లింలను బీసీల్లో కలిపితే హిందూ సమాజమంతా తిరగబడటం ఖాయమని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడం తథ్యమని వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే బీసీ జాబితాలో నుంచి ముస్లింలను తొలగించాల్సిందేనని పట్టుబట్టారు. ఎన్నికల హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పారు.రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పుతూ బీసీలను నిండా ముంచుతున్నారని మండిపడ్డారు. బీసీలంతా కాంగ్రెస్ మోసాలను గుర్తించాలని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము కాంగ్రెస్‌కు లేదని అన్నారు. మార్చిలోపు స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే తెలంగాణకు నష్టమని తెలీదా? అని ప్రశ్నించారు. 15వ గ్రాంట్స్ కమిషన్ నిధులు ఆగిపోతాయని తెలిసి కూడా జాప్యం చేస్తారా అని నిలదీశారు. ఇప్పటికే రెండు దఫాలుగా నిధులు రాలేదని చెప్పారు.73, 74వ రాజ్యాంగ సవరణలను ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థలకు ఐదేళ్లకోసారి తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం చెబుతోందని గుర్తుచేశారు. మీరు ఆమోదించిన రాజ్యాంగాన్ని మీరే అవమానిస్తారా? అని ప్రశ్నించారు. రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరగడం కాదు.... రాజ్యాంగాన్ని అమలయ్యేలా చూడాలని హితవు పలికారు. సర్పంచ్ లేకుంటే గ్రామసభలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జరిగేదెలా? అని ప్రశ్నించారు. గ్రామాల్లో పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నా పట్టించుకోరా? అని నిలదీశారు. ఓడిపోతామనే భయంతోనే రేవంత్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని బండి సంజయ్ విమర్శించారు.

## ఖజానా ఖాళీ..
## తలలు పట్టుకుంటున్న సీఎం,డిప్యూటీ సీఎం



**హైదరాబాద్ :** కేసీఆర్ ఖజానా ఖాళీ చేశారు. ఇప్పుడు నిధులు సర్దుబాటు చేయలేక సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తలలు పట్టుకుంటున్నారని' తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. ప్రస్తుత రాష్ట్ర రాజకీయాలపై ఆయన మీడియాతో మాట్లాడారు. బండి సంజయ్ ,కిషన్ రెడ్డి కోతల రాయుళ్లు.ఐటీఐఆర్ తీసుకొచ్చి బీజేపీ నేతలు మాట్లాడాలి. నేనేంటో,నా పనితనం ఏంటో రాష్ట్ర నేతలకు, ఎంపీ రాహుల్ గాంధీ, ఏఐసీసీ నేతలకు తెలుసు. నా అవసరం అనుకుంటే జగ్గారెడ్డికి పదవి ఇస్తారు. జగ్గారెడ్డి పదవి ఉన్నా ..లేకున్నా పార్టీ కోసం పనిచేస్తూనే ఉంటాడు. బీజేపీ నేతలు సీఎం రేవంత్‌ను రెచ్చగొట్టి తిట్టించుకుంటారు. ఎన్నికలకు చాలా సమయం ఉంది.. పింక్ బుక్ అంటూ రెచ్చగొట్టకు కవిత. కేసీఆర్ ఖజానా ఖాళీ చేశారు. నిధులు సర్దుబాటు చేయలేక మా సీఎం, డిప్యూటీ సీఎం తలలు పట్టుకుంటుంన్నారు. వరంగల్‌కు రావాలంటే రాహుల్ గాంధీ భయపడతారా?..రాహుల్ గాంధీ ఒంట్లోనే భయం లేదు.. కన్యాకుమారి టూ కాశ్మీర్ పాదయాత్ర చేశారు. కేసీఆర్ కనీసం పది కిలోమీటర్లు పాదయాత్ర చేయగలరా? ఐటీఐఆర్ కోసం అవసరం అయితే కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ను కలుస్తా. ఐటీఐఆర్ ద్వారా వేల ఉద్యోగాలు తెలంగాణ నిరుద్యోగులకు వస్తాయి' అని అన్నారు.

## కాంగ్రెస్ పాలనపై గ్రామస్థాయి నుండి వ్యతిరేకత'

**హనుమకొండ జిల్లా:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకత వస్తుందన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనచారి. ఎన్నికల ముందు అధికారం కోసం 420 హామీలు ఇచ్చి, ఇప్పటివరకూ ఏ ఒక్క హానమీ నెరవేర్చలేనది మధుసూదనచారి ఆరోపించారు. హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ఏడాది పాలనా వైఫల్యం పేరుతో బీఆర్ఎస్ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్, డైరీని ఎమ్మెల్సీ మధుసూదనచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధుసూదనచారి మాట్లాడుతూ.. 'కడియం శ్రీహరి తన స్వార్థ రాజకీయాల కోసం పార్టీ మారాడు. పార్టీ మారిన ఎమ్మెల్యే లతో రాజీనామా చేయించి పోటీలో నిలబెట్టు. బీఆర్ఎస్ కార్యకర్తల ఉద్యమంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చాం. పూర్తి స్థాయిలో కులగణ చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి. %దీ=నా%సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన మహనీయుడు కేసీఆర్. నూటికి నూరు శాతం బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం.

## సంపాదకీయం

# ఆప్ భవిష్యత్ కార్యాచరణ భేటీ!

ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం కూలిపోవడంతో ఆ పార్టీ అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం పంజాబ్‌లో ప్రభుత్వ మనుగడపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఓటమినుండి కోలుకోకముందే హడావుడిగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం ఢిల్లీలో పంజాబ్ పార్టీ ఎంఎల్‌ఎల సమావేశం ఏర్పాటు చేయడం గమనిస్తే ఆయనలో కంగారు కనిపిస్తుంది. ఈ సందర్భంగా పలు ఊహాగానాలు కూడా వెలువడుతున్నాయి. బిజెపి సైతం తమ తర్వాతి లక్ష్యం పశ్చిమ బెంగాల్, పంజాబ్ అని చెప్పడం గమనార్హం. పశ్చిమ బెంగాల్‌లో అయితే వచ్చే ఏడాది మార్చిలో ఎన్నికలు జరగవలసి ఉండడంతో ఆ రాష్ట్రంపై దృష్టి సారించడాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ మరో రెండేళ్ల పదవీకాలం ఉన్న పంజాబ్ ప్రభుత్వంపై దృష్టి సారించడం అంటే ప్రభుత్వాన్ని అస్థిరం కావించే ప్రయత్నం చేస్తారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సందర్భంగా పంజాబ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు ప్రతాప్ సింగ్ బజ్వా చేస్తున్న ప్రకటనలు గందరగోళం కలిగిస్తున్నాయి. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ బిజెపికి తదుపరి 'ఏక్‌నాథ్ షిండే' అని చెప్పడం ద్వారా ముఖ్యమంత్రి ద్వారానే ప్రభుత్వాన్ని కూల్చివేసే ప్రయత్నం చేస్తారా? అనే అనుమానం కలుగుతుంది. మరోవంక, ఆయనే 30 మంది ఆప్ ఎంఎల్‌ఎలు కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నారని అంటూ కలకలం రేపారు. అయితే, ఆయన ప్రకటనలను మాన్ ఖండించారు అనుకోండి. ఇట్లా ఉండగా, మాన్‌ను ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించేందుకు స్వయంగా కేజ్రీవాల్ నిర్ణయించుకున్నారని అంటూ ఢిల్లీలో ఎంఎల్‌ఎ గా ఎన్నికైన బిజెపి నేత మంజీందర్ సింగ్ సిర్సా ఆరోపణలు చేశారు. తానే పంజాబ్ ముఖ్యమంత్రి కావాలని కేజ్రీవాల్ చూస్తున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఏదేమైనా ఢిల్లీ ప్రభుత్వం కోల్పోవడంతో కేజ్రీవాల్ ఇక ఎక్కువగా పంజాబ్ ప్రభుత్వంపై దృష్టి సారిస్తారన్నది మాత్రం యదార్థం. దానితో అక్కడి ప్రభుత్వం ఆయన కనుసన్నలలో నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఆప్ రాజకీయ కార్యకలాపాలకు అవసరమైన వనరులను సమకూర్చాల్సిన బాధ్యత కూడా మొత్తంగా పంజాబ్ ఆప్‌పై పడుతుంది. పైగా, పుష్కర కాలంగా ఆప్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన 'ఢిల్లీ మోడల్' తాజా ఎన్నికల్లో విఫలమైంది. ఆ పేరుతో ఓట్లు రాబట్టడం ఇంకేమాత్రం సాధ్యం కాదని వెల్లడైంది. పంజాబ్‌లో సైతం 'ఢిల్లీ మోడల్' పేరుతో అధికారంలోకి వచ్చారు. అందుకనే పంజాబ్‌లో తమ ఎత్తుగడలను మార్చుకొనని పక్షంలో 2027లో జరిగే ఎన్నికలలో నెగ్గుకు రావడం సాధ్యం కాదు. దానితో ప్రభుత్వ ప్రాధాన్యతలను పూర్తిగా మార్చుకోవలసి ఉంది. అయితే మహారాష్ట్రలో మాదిరిగా మరో ఏక్‌నాథ్ షిండే ద్వారా పంజాబ్ లో ప్రభుత్వం ఏర్పాటు చేయడం బిజెపికి సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే ఇక్కడ బిజెపికి ఇద్దరు మాత్రమే ఎంఎల్‌ఎలు ఉన్నారు. ఒక్క ఎంపి కూడా లేరు. మహారాష్ట్రలో సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయలేక పోయినా వరుసగా మూడు ఎన్నికలలో అతిపెద్ద పార్టీగా ఏర్పడింది. దానితో అక్కడ రాజకీయంగా ఆధిపత్యంలో ఉండగలిగింది. పైగా, ఆప్ తర్వాత అన్ని వర్గాలలో చెప్పుకోదగిన బలం ఉన్న పార్టీ కాంగ్రెస్ అయినప్పటికీ ఆ పార్టీలో వర్గాలకు అంతులేదు. ఒక నాయకుడంటే మరో నాయకుడికి పడదు. కొత్తగా ఆప్ నాయకులను చేర్చుకొంటే మరో కుంపటి ఏర్పాటు చేసుకున్నట్లు కాగలదు. అయితే, అరుణాచల్‌ప్రదేశ్ మోడల్‌లో పంజాబ్ ప్రభుత్వంపై బిజెపి కన్నేసే అవకాశం లేకపోలేదని పరిశీలకులు భావిస్తున్నారు. 2014 అరుణాచల్‌ప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజారిటీతో విజయం సాధించింది. రెండేళ్ల తర్వాత సిఎం నబమ్ తుకి తప్ప మిగతా కాంగ్రెస్ ఎంఎల్‌ఎలందరూ పార్టీ నుంచి విడిపోయి పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్‌లో చేరారు. ఈ ఎంఎల్‌ఎలలో ఎక్కువ మంది కొన్ని నెలల తర్వాత బిజెపిలో విలీనం అయ్యారు. ఆ విధంగా బిజెపి ప్రభుత్వం ఏర్పడింది. కెప్టెన్ అమరీందర్ సింగ్ పంజాబ్ లోక్ కాంగ్రెస్ పార్టీతో బిజెపి ఇప్పటికే విలీనమై అటువంటి ఓ ప్రయత్నం చేసింది. అయినా ప్రయోజనం లేకపోయింది. 2022లో పంజాబ్‌లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆప్ ఇప్పటివరకు చీలికల నుండి సురక్షితంగా ఉంది. వ్యక్తిగత ఎంఎల్‌ఎలు కూడా పెద్దగా ఫిరాయింపులకు పాల్పడిన దాఖలాలు లేవు. ఢిల్లీలో కూడా, 2025 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొంతమంది నాయకులు బిజెపిలో చేరడం తప్ప, ఆప్ పెద్దగా చీలికలకు గురికాలేదు. 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో తిరిగి అధికారంలోకి వచ్చిన బిజెపి ఇప్పుడు ఆప్‌ను బలహీనపరచగలననే ధీమాతో ఉన్నట్లు కనిపిస్తున్నది. మరిన్ని అవినీతి కేసులతో ఆ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేసేందుకు సిద్ధమవుతున్నాయి. అదే విధంగా పంజాబ్‌లో ఆప్‌లో చీలికలు తీసుకువచ్చే ప్రయత్నం చేయవచ్చనే ఊహాగానాలకు ఆస్కారం ఏర్పడుతుంది. అందుకే మన్ ఏక్‌నాథ్ షిండేగా మారవచ్చని బజ్వా ఆరోపించారు. బిజెపి కూడా పంజాబ్‌లో తాను ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేకపోతున్నానని గ్రహించింది. సుదీర్ఘకాలం అకాలీదళ్‌తో పొత్తు ఏర్పర్చుకున్నప్పటికీ పట్టణ ప్రాంతాలలో కొన్ని సీట్లను మించి గ్రామీణ ప్రాంతాలలోకి చొచ్చుకువెళ్లలేకపోయింది. కాబట్టి రాష్ట్రంలో బలం పెంచుకునేందుకు ఇప్పుడు బిజెపికి ఏకైక మార్గం రాష్ట్రంలోని ఇతర 3 పార్టీలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ (ఆప్, కాంగ్రెస్, ఎస్‌ఎడి) పార్టీలలో చీలికలు తీసుకు రావడమే. అయితే, 2020- 21 రైతుల నిరసన సమయంలో మాదిరిగా ఇప్పుడు పంజాబ్‌లో బిజెపి పట్ల ప్రతికూలత అంత తీవ్రంగా ఉండకపోవచ్చు గాని, చెప్పుకోదగినంతగా ఉంది. ముఖ్యంగా గ్రామీణ సిక్కు జనాభాలో ప్రతికూలత ఎక్కువగా ఉంది. అందువల్ల, ఎవరైనా బిజెపితో చేతులు కలపడానికి ఆప్ లేదా కాంగ్రెస్ లేదా ఎస్‌ఎడిలను విభజించినట్లయితే, కనీసం గ్రామీణ ఓటర్లలో రాజకీయంగా నష్టం వాటిల్లుతుంది. ఉదాహరణకు, పంజాబ్‌లో లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి బలమైన అభ్యర్థి రవ్‌నీత్ బిట్టు లూథియానాలోని గ్రామీణ ప్రాంతాలలో దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చింది. సిక్కు ఓటర్లలో బిజెపి పట్ల నెలకొన్న ప్రతికూలత సైతం పంజాబ్‌లో ఆ పార్టీ విస్తరణకు అడ్డంకిగా నెలకొంది. ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి సిక్కు అభ్యర్థులు చాలా మంది గెలిచారు. రాజౌరి గార్డెన్ నుండి మంజిందర్ సింగ్ సిర్సా, గాంధీనగర్ నుండి అరవిందర్ సింగ్ లవ్లీ, జంగ్పురా నుండి తర్విందర్ మార్వా వంటి వారు గెలుపొందగారు. ఆప్ సిక్కు అభ్యర్థులలో తిలక్ నగర్ నుండి జ్నల్ సింగ్, చాందిని చౌక్ నుండి పునర్దీప్ సింగ్ సాహ్నీ గెలుపొందారు. ఆప్ నుండి సురీందర్ పాల్ సింగ్ బిట్టూ, జితేందర్ సింగ్ షుంటి వరుసగా తిమార్పూర్, షాదరాలో బిజెపి చేతిలో తృటిలో ఓడిపోయారు. అయితే, సిక్కులలో బిజెపి ఇప్పటికీ గణనీయమైన తేడాతో వెనుకబడి ఉండవచ్చని సర్వేలు సూచిస్తున్నాయి. యాక్సిస్ మైఇండియా ఎగ్జిట్ పోల్ ప్రకారం 69 శాతం సిక్కులు ఆప్‌కు ఓటు వేయగా, 24 శాతం మంది బిజెపికి ఓటు వేశారు. సివోటర్ సర్వే ప్రకారం 49 శాతం సిక్కులు ఆప్‌కు ఓటు వేయగా, బిజెపికి 34 శాతం మంది ఓటు వేశారు. సిర్సా, లవ్లీ, మార్వా వంటి బలమైన సిక్కు అభ్యర్థులు ఉన్న ప్రదేశాలలో ఆ వర్గం బిజెపికి మద్దతు ఇచ్చి ఉండవచ్చు, అయితే ఇతర చాలా స్థానాల్లో ఆప్ మొదటి ప్రాధాన్యతను పొందింది. ఢిల్లీ సిక్కులు పంజాబ్‌లోని వారి కంటే భిన్నమైన ఓటింగ్ సరళిని కలిగి ఉన్నప్పటికీ, జాతీయ రాజధానిలో సిక్కులలో ఆప్ ఇప్పటికీ నంబర్ వన్ ఎంపికగా ఉందన్నది వాస్తవం. రెండు సర్వేల ప్రకారం కాంగ్రెస్‌కు మద్దతు 5 శాతం కంటే తక్కువకు తగ్గింది. ఈ వాస్తవాలు పంజాబ్ లో ఆప్‌కు బలమైన ప్రాతిపదిక ఏర్పాటుకు దారితీస్తుంది. మరోవంక, అకాలీదళ్ తీవ్రమైన నాయకత్వ సంక్షోభంలో మునిగిపోవడం సైతం ఆ పార్టీకి కలిసి వస్తుంది. మరోవంక, కేజ్రీవాల్, ముఖ్యమంత్రి మాన్‌ల మధ్య ఎన్నడూ ఎటువంటి విభేదాలు తలెత్తిన సందర్భాలు లేవు. కేజ్రీవాల్‌కు నమ్మినబంటుగా వ్యవహరిస్తున్నారు. పైగా, ఇప్పుడు ఢిల్లీ ప్రభుత్వం లేకపోవడంతో మొత్తం ఆప్ పంజాబ్ ప్రభుత్వంపై ఆధారపడాల్సి ఉంటుంది. దానితో ఆప్‌లో మాన్ ప్రాధాన్యత మరింతగా పెరిగే అవకాశం ఉంటుంది. ఇటువంటి సమయంలో ఆ ప్రభుత్వాన్ని అస్థిర పరచేందుకు ఆప్ నుండి ప్రయత్నాలు జరిగే అవకాశాలు తక్కువ. ఇంకోవైపు, కేజ్రీవాల్, ఆప్ ఢిల్లీ నాయకత్వంతో పోలిస్తే, పంజాబ్ ముఖ్యమంత్రి మాన్ కేంద్రంతో మెరుగైన సంబంధాలను కొనసాగిస్తున్నారు.

# ముచ్చింతల్ ఆధ్యాత్మిక పరిమళాలు



ముచ్చింతల్ లో పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి చొరవతో 216 అడుగుల ఎత్తయిన రామానుజాచార్యుల విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగి మూడేళ్లు పూర్తయింది. ఈ విగ్రహాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ 5 ఫిబ్రవరి 2022న వసంత పంచమి పర్వదినం సందర్భంగా ఆవిష్కరించి జాతికి అంకితం ఇచ్చారు. 2025 వసంత పంచమితో విగ్రహావిష్కరణ మూడేళ్లు పూర్తి చేసుకుంది. రాజా ఆదరణ పొంది ప్రాబల్యాన్ని సంతరించుకున్న జైన, - బౌద్ధ, శైవ మతాలు స్థానిక ఆచార వ్యవహారాలలో కలసి, అనేకానేక శాఖలుగా విభజితాలై, వేర్వేరు సిద్ధాంతాలను ప్రతిపాదిస్తూ తమ శాఖలు - గొప్ప వని నొక్కి చెబుతూ, మూల ఉపనిషత్తుల సారాన్ని ప్రజలకు చేరువ చేయజాలని సమయాన, విశిష్టాద్వైతాన్ని ప్రతిపాదించి ఉద్ధరించారు శ్రీ రామానుజా చార్యులు. త్రిమతాచార్యులలో, ద్వితీయులైనా, కర్తవ్య నిర్వహణలో అద్వితీయులు. అసమాన ధైర్యాన్ని ప్రదర్శించి, - సాటిలేని భక్తి తత్పరునిగా తత్వవేత్తగా, ఆస్తిక హేతువాదిగా, పరమ యోగిగా, నాటికి ప్రబల ప్రచారంలో ఉన్న సంప్రదాయాలన్నీ, దేవుడిని కొలవడానికి భిన్న మార్గాలే కాని, వైదిక మతానికి బదులుగా పాటించాల్సినవి కానే కాదని నొక్కి చెప్పిన ధీశాలి ఆయన. రామానుజులు జన్మించే నాటికి చోళులు, శైవ మతానుయాయులు అయినప్పటికీ, వైదిక మతాలను వ్యతిరేకించ లేదు. చాళుక్యులు శైవ మతస్తులు అయి ఉండి, తర్వాత జైన మతాన్ని ఆలపించారు. హొయసల రాజులు, జైన, వీరశైవ మతాలను ఆదరించారు. మౌర్యుల కాలానికి బౌద్ధం క్షీణ దశకు చేరుకుంది. మద్రాసుకు 30 మైళ్ళ దూరాన గల, శ్రీపెరుంబుదూరులో, హరిత గోత్రోద్భవులు, ఆపస్తంభ సూత్ర, యజుర్వేద శాఖాధ్యాయులు, శ్రీమాన్ అసూరి సర్వక్రతు కేశవ సోమయాజి దీక్షితార్, కాంతిమతి దంపతులకు కలియుగ సంవత్సరం 4118 క్రీస్తు శకం 1017 వైశాఖ శుక్ల పక్ష షష్టి గురువారం జనన మొందారు రామానుజులు. రామానుజులు ఆనాటి ఆచార వ్యవహారాలు, చాందసంగా మారి, సామాజిక ప్రగతికి అడ్డు రాకముందే, గుర్తించి వాటిని, మానడమో, మార్చడమో చేయాలని కర్తవ్య నిర్దేశం చేశారు. గురువు చెప్పేదంతా గుడ్డిగా నమ్మక తర్కానికి గురిచేసి, తప్పో, ఒప్పో నిర్ణయించు కోవడం పాపం కాదని, హితవు పలికారు. సమాజ శ్రేయస్సు కన్నా, వ్యక్తిగత శ్రేయస్సు ముఖ్యం కాదని రామానుజులు నొక్కి చెప్పారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లో 45 ఎకరాల విస్తీర్ణంలో పరమ హంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి సత్ సంకల్పంతో దివ్య క్షేత్ర పనులు 2016లో ప్రారంభ మయ్యాయి. 45 ఎకరాల విస్తీర్ణంలో రూ.1000 కోట్లతో పనులు జరిగాయి. పల్లవ, చోళ, చాళుక్య, కాకతీయ, విజయనగర నిర్మాణ శైలులను కలగలిపి వివిధ 2700 మంది శిల్పుల భాగస్వామ్యంతో నిర్మాణాలు చేపట్టగా, ప్రధానంగా.. సమతామూర్తి 216 అడుగుల, 1800 కిలోల బరువు గల మహా పంచలోహ విగ్రహాన్ని 1600 భాగాలుగా తొమ్మిది నెలల కఠోర శ్రమ తో చైనాలో తయారు చేయించారు. మన దేశానికి తెచ్చాక చైనాకు చెందిన 60 మంది నిపుణులు విగ్రహ రూపునిచ్చారు. వెయ్యేళ్ల పాటు చెక్కుచెదరకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. సమతామూర్తి మహా విగ్రహం చుట్టూ శ్రీవైష్ణవంలో దివ్యదేశాలుగా భావించే 108 పుణ్య క్షేత్రాలు, గర్భాలయాల ఆకృతిలో 108 ఆలయాలను నిర్మించారు. వీటిని అనుసంధానిస్తూ మధ్యలో 468 స్తంభాలతో భారీ దివ్యదేశ మండపాన్ని నిర్మించారు. సమతామూర్తి విగ్రహ దిగువ న భద్రవేదిక 54 అడుగులు, పద్మ పీఠం 27 అడుగులు, శ్రీరామాను జాచార్యుల విగ్రహం 108 అడుగులు, స్వామి చేతిలోని త్రిదండం 27 అడుగుల ఎత్తు ఉన్నాయి. మహా విగ్రహం కింద విశాలంగా ఉన్న గర్భగుడిలో 120 కిలోల బంగారు విగ్రహ రూపంలో రామానుజులు నిత్య పూజా. మూర్తిగా దర్శనం ఇస్తారు. అలా వెయ్యేళ్ల క్రితం భారతావనిలో నడయాడిన సమతా మూర్తి జగద్గురు శ్రీరామాను జాచార్యులు భక్తులకు నిత్య దర్శనం ఇస్తున్నారు. ముచ్చింతల్‌లో గల త్రిదండి చినజీయర్ స్వామి చొరవతో 216 అడుగుల ఎత్తయిన రామానుజాచార్యుల విగ్రహావిష్క రణ కార్యక్రమం జరిగి రెండేళ్లు పూర్తయింది. 2022 ఫిబ్రవరి 5వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన చేతుల మీదుగా ఈ సమతా మూర్తి విగ్రహాన్ని ఆవిష్కరిం చారు. వసంత పంచమితో మూడవ సంవత్సరంలోకి అడుగు పెట్టింది. గత మూడేళ్లుగా అనుదినం దేశ విదేశాల నుండి పర్యాటకులు, సందర్శకులు, యాత్రికులు, భక్తులు నానాటికీ పెరిగిపోతూ, కొత్త అనుభూతులను వెంట తీసుకెళ్ళు తున్నారు.

# నవ్వుల రారాజు రాజబాబు



పుణ్యమూర్తుల అప్పలరాజు అనగానే ఎవరా అని ఆలోచించవచ్చు. రాజబాబు అంటే హాస్య నటునిగా తెలియని తెలుగు వారుండరు. రేలంగి, రమణారెడ్డి తరవాత అంతకు మించిన ప్రేక్షక ఆదరణ పొందిన నటునిగా గుర్తింపు పొందారు. తెలుగు సినిమా చరిత్రలోనే అత్యంత గొప్ప హాస్య నటుల్లో ఒకరు రాజబాబు. రెండు దశాబ్దాల తక్కువ వ్యవధిలో ఆయన శిఖర స్థాయిని అందుకున్నారు. దాదాపు 600 చిత్రాల్లో నటించిన రాజబాబు.. తెలుగు ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తారు. అప్పట్లో ఆయన దక్షిణాదిన అత్యంత డిమాండ్ ఉన్న కమెడియన్లలో ఒకరు. రోజుకు రెండు మూడు షిఫ్టుల్లో విరామం లేకుండా పని చేసిన ఘనత ఆయనది. తెలుగు చలనచిత్ర రంగంలో రెండు దశాబ్దాలు హాస్యనటునిగా వెలిగిన రాజబాబు (అక్టోబరు 20, 1935 - ఫిబ్రవరి 14, 1983) "శతాబ్దపు హాస్య నటుడి"గా ప్రసంశలు అందుకొన్న గొప్ప వ్యక్తి. అక్టోబరు 20, 1935 తేదీన పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం లో పుట్టిన రాజబాబు పూర్తి పేరు పుణ్యమూర్తుల అప్పలరాజు. తల్లిదండ్రులు శ్రీ పుణ్యమూర్తుల ఉమామహేశ్వర రావు , శ్రీమతి రవణమ్మ. నిడదవోలు లోని పాఠశాల చదువు చదువుతూనే బుర్రకథ నేర్చుకోవడానికి శ్రీ అచ్యుత రామయ్య గారి దగ్గర చేరారు. ఇంటర్మీడియట్ పూర్తయిన తరువాత ఉపాధ్యాయ శిక్షణ కోర్సు ముగించి తెలుగు ఉపాధ్యాయునిగా కొద్దికాలం పని చేశారు. ఉపాధ్యాయునిగా పనిచేసేటప్పుడే నాటకాలలో పాలుపంచు కొనేవారు. రాజబాబు డిసెంబరు 5, 1965 తేదీన లక్ష్మీ అమ్మలు ను వివాహమాడాడు. వారికి నాగేంద్రబాబు, మహేశ్ బాబు అనే ఇద్దరు సంతానం కలిగారు. ఒక సారి నాటకంలో రాజబాబును చూసిన గరికపాటి రాజారావు (పుట్టిల్లు సినిమా దర్శకుడు) సినిమాలలో చేరమని ఉత్సాహ పరిచారు. దాంతో చెప్పా చెయ్యకనే ఫిబ్రవరి 7, 1960 రోజున మద్రాసు చేరుకొన్నారు. పూట గడవడానికి హాస్య నటుడు అడ్డాల నారాయణరావు పిల్లలకు ప్రైవేటు చెప్పేవారు. కొన్నాళ్ళ తరువాత అడ్డాల నారాయణరావు రాజబాబుకి సమాజం సినిమాలో అవకాశం కల్పించారు. మొదటి సినిమా తరువాత "తండ్రులు-కొడుకులు", "కులగోత్రాలు", "స్వర్ణగౌరి", "మంచి మనిషి" మొదలగు చిత్రాలలో అవకాశాలు వచ్చాయి. స్వర్ణగౌరి చిత్రానికి గాను 350 రూపాయలు మొట్టమొదటి పారితోషికంగా స్వీకరించారు. మొదటి చిత్రం విడుదల తరువాత వచ్చిన చిన్న చిన్న పాత్రలలో నటిస్తూనే "కుక్కపిల్ల దొరికిందా", "నాలుగిళ్ళ చావిడి", "అల్లూరి సీతారామరాజు" మొదలగు నాటకాలు వేశారు. జగపతి ఫిలింస్... వి.బి.రాజేంద్రప్రసాద్ చిత్రం "అంతస్తులు" చ్రిత్రంలో నటించినందుకు గాను మొట్ట మొదటి సారిగా పెద్దమొత్తం 1300 రూపాయల్ని పారితోషికంగా పొందారు. ఇక వెనక్కు తిరిగి చూసుకో వలసిన అవసరం లేకుండా వరుసగా నిర్మాణ సంస్థలు నిర్మించిన ఎన్నో చిత్రాలలో నటించారు. ఆకాశ రామన్న, సతీ శబరి, ప్రచండ భైరవి, సత్య హరిశ్చంద్ర, సంగీత లక్ష్మి, పరమానందయ్య శిష్యుల కథ, ఉమ్మడి కుటుంబం, విచిత్ర కుటుంబం లాంటి చిత్రాలలో నటించారు. రాజబాబుకు జంటగా లీలా రాణి, మీనా కుమారి, ప్రసన్న రాణి, గీతాంజలి లాంటి వారు నటించినా, ప్రేక్షకాదరణ పొందిన జోడీ మాత్రం రమాప్రభ అని చెప్పాలి. ఇద్దరు అమ్మాయిలు, ప్రేమనగర్, ఇల్లు ఇల్లాలు, పల్లెటూరి బావ, సెక్రెటరి, జీవన జ్యోతి, కార్తీక దీపం, అడవి రాముడు, సోగ్గాడు లాంటి చిత్రాలు రాజబాబు - రమాప్రభ జోడీకి మంచి హాస్య జంటగా పేరు తెచ్చాయి. రాజబాబు తాతా మనవడు, పిచ్చోడి పెళ్ళి, తిరుపతి, ఎవరికి వారే యమునా తీరే, మనిషి రోడ్డున పడ్డాడు లాంటి సినిమాలలో హీరోగా నటించారు. ఈ సినిమాలలో ఎవరికి వారే యమునా తీరే, మనిషి రోడ్డున పడ్డాడు సినిమాలను స్వయంగా బాబ్ %ఒ% బాబ్ ప్రొడక్షన్స్ అన్న నిర్మాణ సంస్థ పేరుతో నిర్మించారు. సినిమాలో ప్రేక్షకులను తన అద్భుత నటనతో కడుపుబ్బ నవ్వించిన రాజబాబు నిజ జీవితంలో గొప్ప తాత్విక ఆలోచనలు గలవారు. ప్రతి ఒక్క సంవత్సరం తన పుట్టినరోజు సందర్భంగా పాతతరం నటుల్ని, నటీమణుల్ని సత్కరించే వాడు. ప్రత్యేకంగా హాస్యంలో తనకు స్ఫూర్తిని ఇచ్చిన బాలకృష్ణను సత్కరించారు. రాజబాబుచే సత్కారం పొందిన వారిలో ఇంకా డా.శివరామ కృష్ణయ్య, సూర్యకాంతం, సావిత్రి, రేలంగి మొదలగు ప్రముఖులు ఉన్నారు. ఎన్నో సంస్థలకు ఎన్నెన్నో విరాళాలిచ్చిన దాత రాజబాబు. రాజమండ్రిలో చెత్తా చెదారం శుభ్రపరిచే వాళ్ళకు అదే ఊరిలో దానవాయి పేటలో భూమి ఇచ్చారు. అంతే కాక కోరుకొండలో జూనియర్ కాలేజీ కట్టించారు. దాని పేరు కూడా ఆయన పేరు మీదే "రాజబాబు జూనియర్ కళాశాల"గా ఉంది. వరుసగా ఏడు సార్లు ఫిలింఫేర్ అవార్డు పొందిన మొట్ట మొదటి హాస్య నటుడు రాజబాబు. ఆయన జీవితంలో మొత్తం తొమ్మిది ఫిలింమ్ ఫేర్ అవార్డులు, మూడు నంది బహుమతులు, ఎన్నెన్నో అవార్డులు రివార్డులూ పొందారు. "చెన్నై ఆంధ్రా క్లబ్బు" వారు వరుసగా ఐదు సంవత్సరాలు "రోలింగ్ షీల్డు"ని ప్రధానం చేసారు. అంతే కాక శతాబ్దపు హాస్య నటుడిగా అవార్డు పొందారు. రాజబాబుకు ఘంటసాల పాటలంటే ఎంతో ఇష్టం. మహా శివరాత్రి రోజు, ఘంటసాల వర్ధంతి అయిన ఫిబ్రవరి 11 రోజున మొత్తం ఘంటసాల పాటలు వింటూనే ఉన్నారు. అదే రోజు రాత్రి గొంతులో ఏదో ఇబ్బంది వచ్చి హైదరాబాదు లోని థెరెసా ఆసుపత్రిలో చేరాడు. ఆ ఆసుపత్రి లోనే ఫిబ్రవరి 14, 1983 రోజున తెలుగు సినీ అభిమానుల్ని శోక సముద్రంలో ముంచి స్వర్గస్తుడయారు. అనుకరించడానికి అసాధ్యమైన ప్రత్యేకమైన శైలి రాజబాబుది. ఆయన మరణంతో తెలుగు చిత్రసీమకు కలిగిన లోటు ఎప్పటికి తీర్చలేనిది.

# మురికి కాలువలను శుభ్రం చేయించండి,






## చెత్త కుప్పలను తొలగించండి.

### సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్.

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 9వ డివిజన్ జనగామ లోని గణేష్ నగర్ వాడలో మురికి కాలువలను శుభ్రం చేయించాలని, చెత్త కుప్పలను తొలగించి వాడ ప్రజలు అనారోగ్యాలకు గురి కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో కోరారు. మురికి కాలువ ల్లోని పూడికను తొలగించక పోవడం వల్ల కాలువల్లో మురికి నీరు నిల్వ ఉండి దోమలు ఈగలు వ్యాప్తి చెంది వాడ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, దీంతో పాటు చెత్త కుప్పలను తొలగించక పోవడం వల్ల దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి 9వ డివిజన్ జనగామ లోని గణేష్ నగర్ వాడలో ఉన్న మురికి కాలువ ల్లోని పూడికను తొలగించాలని అదేవిధంగా వాడలో ఉన్న చెత్త కుప్పలను తొలగించి వాడ ను శుభ్రంగా ఉంచాలని, ప్రజలు అనారోగ్యాలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సుపరిపాలన అందించడమే లక్ష్యంగా కుల గణన చేపట్టాం

**బీసీ సంక్షేమం కోసమే 42% రిజర్వేషన్ కేటాయిస్తున్నాం,**

**బీసీలకు ఆర్థిక,సామజిక న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**

**-దేశం మొత్తం గర్వపడేలా తెలంగాణ ను అద్భుతంగా అభివృద్ధి చేయబోతున్నాం**

**ఇటు రాష్ట్రంలో అటు దేశంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు బీసీ లను, బహుజనులను హీనంగా చూసిన చరిత్ర**

**అభివృద్ధి చూడలేక ఎవరు ఎన్ని అవాకలు చవాకులు పేలిన రామగుండం నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి తీరుతా**

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం) :-** అన్ని వర్గాల వారికి సుపరిపాలన అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కులగరణ జరిపిందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు . గురువారం రోజున స్థానిక గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్, పొన్నం ప్రభాకర్ గౌడ్, సీతక్క సురేఖ మంత్రులందరి సమక్షంలో జరిపిన సమావేశంలో భాగంగా బీసీలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా బహుజనుల ందర్నీ బలోపేతం చేయడమే లక్ష్యంగా బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించడంతోపా టు దేశం మొత్తం తెలంగాణ అభివృద్ధిని చూసి గర్వపడే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అత్యంత అదు భుతంగా తీర్చిదిద్ద బోతున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలను బహుజనలను దృష్టిలో ఉంచుకొని సుపరిపాలన అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. అభివృద్ధి ప్రణాళికలో భాగంగానే కుల గణనను చేపట్టామని కులగణన రిపోర్ట్ లో మిగిలిపోయిన వారు ఎవరైనా ఉంటే యుద్ధ ప్రతిపాదికన వారి వివరాలను పూర్తిస్థాయిలో సేకరించబో తున్నామని అందుకు ప్రజలందరూ సహకరి ంచాలని కోరారు గత ప్రభుత్వ పాలకుల హయాంలో బిఆర్ఎస్, జెజేపి లు బీసీలను బహుజనులను హీనంగా చూశాయని,మాయ మాటలతో మోసం చేశాయని గత ప్రభుత్వాల వ్యవహారాన్ని బీసీలు, బహుజనులు గమనించే వారికి తగిన బుద్ధి చెప్పారని బీసీల బహుజనుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కృషిని ఓరువలేకనే ప్రతిపక్ష టిఆర్ఎస్ బిజెపి పార్టీలు గగ్గోలు పెడుతూ మేము చేయలేని పని కాంగ్రెస్ పార్టీ చేస్తుందని టిఆర్ఎస్ బిజెపి పార్టీలు కపట ప్రేమను ప్రదర్శిస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా బీసీలను బహుజనులను సామాజిక,ఆర్థిక,రాజకీయ, ఉపాధి, వాణిజ్య, వ్యాపార రంగంలో అగ్ర భాగాన నిలపడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేయబోతుందని తెలిపారు .ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ఆర్టిజన్స్ ను కన్వర్షన్ చెయ్యాలి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.**

**ఆర్టిజన్ల నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన సాంబశివరావు.**

**అగ్నిధార న్యూస్,( పాల్వంచ)** తెలంగాణ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులని వెట్టిచాకిరీ నుండి విముక్తి చేసి రెగ్యులర్ ఉద్యోగులు గా పర్మినెంట్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం యంఎల్ఏ కునేంనేని సాంబశివరావు ప్రభుత్వంకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్స్ నూతన క్యాలెండర్ ను సాంబశివరావు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో ఆర్టిజన్ అనే పోస్ట్ ని క్రియేట్ చేసి 10 ఏళ్ల నుండి శ్రమ దోపిడీ చేపిస్తున్నరని,ఒక పర్మినెంట్ ఉద్యోగికి ఇచ్చే వేతనం తో 10 మంది ఆర్టిజన్ కార్మికులకు వేతనం ఇస్తూ దోపిడీని చట్ట బద్ద ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. 20 వేల మంది ఆర్టిజన్ లు,తెలంగాణ మొత్తం 4 కోట్ల మంది కి విద్యుత్ వెలుగు లు అందిస్తూ ఆర్టిజన్స్ కుటుంబాలు కొవ్వొత్తి లా కరిగిపోతున్నాయని, చాలి చాలని వేతనంతో జీవిస్తున్నారని ఆవేదన చెందారు. రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్టిజన్స్ కి ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ ఉద్యోగులుగా కన్వర్షన్ చేసి మాట నిలబెట్టుకోవాలి కోరారు.ఈ కార్యక్రమం లో ఆర్టిజన్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నరాటి ప్రసాద్. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ శంకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం ఓదెలు, కేటీపీపి ప్రెసిడెంట్ శ్యామ్ కోల, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగినేని ధర్మారావు,వైస్ ప్రెసిడెంట్ పొట్ల గోపి తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ పోటీలు..



**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి డిసెంబర్ 13** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మైదానంలో ఈనెల 15 శనివారం నాడు కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి గుజ్జుల కరుణాకర్ రెడ్డి తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు వర్జినల్ ఆధార్ కార్డుతో హాజరుకావాలని బాలురు 55 కేజీల బరువు, బాలికలు 55 కేజీల బరువు ఉండాలని అన్నారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 20 తేదీ నుంచి 23 వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని అన్నారు.

# ఇడ్లీ సాంబార్లో బొద్దింక.. హెూటల్ యజమానిపై చర్యలు తీసుకోవాలి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో ఉన్న సుప్రభాత్ కొత్త ఉడిపి హెూటల్లో, ఉదయం టిఫిన్ చేయడానికి వచ్చిన వ్యక్తి ఇడ్లీ సాంబార్ తీసుకోగా అందులో బొద్దింక కనిపించడంతో వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. ఇదేమిటని అక్కడున్న హెూటల్ యజమానిని నిలదీయగా అప్పుడప్పుడు చిన్న చిన్న బొద్దికలు పొరపాటున పడటం జరుగుతుందని మరొకసారి ఇలాంటి ఘటనలో జరగకుండా చూసుకుంటానని యజమాని క్షమాపణలు చెప్పారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వాదం



**మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామనికి చెందిన తోకల మోహన్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బల్సుల పల్లి గ్రామ వాస్తవ్యులు బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు. దశరథ్ నాయక్ మనవరాలు కిషన్ నాయక్ కూతురి రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదోచిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్,ఈ కార్యక్రమంలో మండల బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు. శంకర్,మాజీ సర్పంచ్ లు లింగం గౌడ్, ఈశ్వర్ నాయక్,శంకర్ నాయక్,మాజీ ఎంపీటీసీ రవి,సత్యం,రమేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడంలో వార్డు అధికారులదే కీలక బాధ్యత



**జిల్లా అదనపు కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** డివిజన్ లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో వార్డు అధికారులదే కీలక భాధ్యతని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం సాయంత్రం వివిధ అంశాలపై సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డివిజన్ లో ఆస్తి పన్ను , నల్లా బిల్లులు , లైసెన్స్ ఫీజులు నూరు శాతం వసూలయ్యేలా చూడడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను , అక్రమ కట్టడాల సమాచారం తదితర వివరాలను కూడా సంబందిత అధికారులకు ఎప్పటకప్పుడు వార్డు అధికారులు ఇవ్వాలని అన్నారు. ఆస్తి పన్ను వసూళ్ల పురోగతిని సమీక్షించి మార్చి లోగా నూరు శాతం వసూలు చేయడానికి ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు. ఇటీవల జరిగిన సమగ్ర కుటుంబ సర్వే లో హౌస్ లిస్టింగ్ చేసిన ప్రకారం అన్ని కుటుంబాల సమాచారం నిర్ధారించుకోవాలని అన్నారు. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు పథకం వర్తించేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ . ఇ శివానంద్ మాట్లాడుతూ కొత్తగా ఉద్యోగం పొందిన వార్డు అధికారులు ఇతర సాధారణ ఉద్యోగ%శీ% లాగా దీన్ని భావించకుండా ప్రజలకు తద్వారా దేశానికి సేవ చేస్తున్నామనే భావనతో పని చేయాలని అన్నారు.. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఇ ఇ రామన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పోస్టల్ డిపార్ట్మెంట్ డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో పోస్టల్ శాఖ మరియు ఏ ఐ జి డి ఎస్ యు యూనియన్ వనపర్తి డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమంలో పోస్టల్ డివిజన్ అధ్యక్షుడు టాస్ వేసి టాస్ లో గెలుపొందిన జట్టును అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఆహ్లాదకరమని స్నేహ పూర్వకంగా కలిసిమెలిసి ఉండాలని వీటిలో గెలుపోటములు సహజమని అన్నారు.ఈ కార్యక్రమంలో, ఎ ఐ జి డి ఎస్ యు సర్కిల్ ఉపాధ్యక్షులు తెలంగాణ సర్కిల్ ఎం కృష్ణా నాయక్,రమావత్ బాలాజీ,శ్రీని వాసులు రాజు నాయక్, సత్యపాల్, పోస్టల్ శాఖ అధికారులు తది తరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



**ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం లోని పడకల్, చుక్కాపూర్ , మరియు పాత కోట తండా గ్రామ పంచాయతీ లో సీసీ రోడ్డు, డ్రైనేజ్ అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణానికి, ప్రహరీ గోడ నిర్మాణానికి ముఖ్య అతిథిగా పాల్గొని మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కసి కసిరెడ్డి నారా యణరెడ్డి, ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుంది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ ఛైర్మెన్ యాట గీతా నరసింహ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి, గట్ల కేశవరెడ్డి,మోహన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ అజీమ్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రైతు మహా ధర్నాను విజయవంతం చేయాలి

**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజక వర్గంలోనీ అమనగల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నెల 18న నిర్వహిస్తున్న రైతు ధర్నాను విజయవంతం చేయాలి అని, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్,మాజీ జెడ్పీటిసి దశరథ్ నాయక్,ఈసందర్భంగా తెలియజేశారు. అనంతరం సభ స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్,లక్ష్మి నరసింహ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నాయకునికి పరామర్శ



మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన డిసిసి మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ నిజామోద్దీన్ రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ బాధితుని నివాసానికి చేరుకొని పరామర్శించారు. గత 45 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నారని అన్నారు, విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మాజీ మంత్రి వెంట మాజీ మార్కెట్ డైరెక్టర్ గంగాధర్, లక్ష్మయ్య గౌడ్, బాలరాజు, సత్యంలు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్ :** మండల ఎమ్మార్పీఎస్ నాయకులు హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లోమంద కృష్ణ మాదిగను సన్మానించారు. 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగకుండా కృషి చేశారని మీకు తోడుగా మీ వెంటే ఉంటామని అన్నారు. అనివార్య పరిస్థితుల వల్ల లక్ష డబ్బుల కార్యక్రమం వాయిదా పడిందని, త్వరలోనే కార్యక్రమ తేదీని ప్రకటిస్తామని ఇంటికో డప్పు చొప్పున లక్ష డప్పులతో హైదరాబాద్ తరలి రావాలని మందకృష్ణ మాదిగ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దానకారి సురేష్, అంబేద్కర్ అవార్డు గ్రహీత పవన్ కుమార్, గోవర్ధన్, శ్రీనివాస్, రాజు, రాములు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మరో 4 పోలింగ్ స్టేషన్ లు పెంచాలని వినతి



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** మండలంలోని గుండారం, కమాన్ పూర్ గ్రామాలలో ఓటర్లు అధికంగా ఉన్నందున కమాన్ పూర్ లో మరో 2 మరియు గుండారం లో మరో 2 పోలింగ్ స్టేషన్ ను పెంచాలని కమాన్ పూర్ బీజేపీ మండల ప్రధానకార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్ వినతి పత్రాన్ని అందించడం జరిగింది. పోలింగ్ స్టేషన్ పరిధిలో 700 కి పైగా ఓటర్లు ఉంటే ఓట్లు వేసే క్రమంలో సమయం ఎక్కువగా పడుతుంది. కావున మరో 4 పోలింగ్ స్టేషన్ లు పెంచితే ఓటర్లకు త్వరగా ఓటు వేసేందుకు అవకాశం కల్పించవచ్చు అని మల్లారపు అరుణ్ పేర్కొన్నారు.



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండల్ రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట పై ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. సంగారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ పంట కు గాను ఈ సంవత్సరం 3000 ఎకరాల సాగు లక్ష్యంగా ప్రభుత్వం ప్రోత్సాహకం అందించనుంది. ఇందుకుగాను గోద్రెజ్ ఆగ్రో వెట్ సంస్థను సంగారెడ్డి జిల్లాకు నియమిస్తూ ఎకరానికి 57 మొక్కల చొప్పున 90% రాయితీ పై అందిస్తూ, మొదటి 4 సంవత్సరాలకు నిర్వహణ ఖర్చు నిమిత్తం ఎకరానికి రూ. 4200 /- ప్రతి సంవత్సరానికి మరియు డ్రిప్ ఇరిగేషన్ రాయితీ పై ఇవ్వబడును. దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ప్రభుత్వం చే నియమించబడిన ఆయిల్ పామ్ కంపెనీ గోద్రెజ్ ఆగ్రోవేట్ సంస్థ ఆయిల్ పామ్ పంటను కొనుగోలు చేస్తుంది . ప్రస్తుతం వట్టిపల్లి మండలంలో ఆయిల్ పామ్ పంట 100 ఎకరాలలో సాగులో ఉన్నది. దాదాపు అన్ని రకాల నేలలు అనుకూలం నీరు నిలువని లోతైన ఒండ్రు నేలలు అధిక సేంద్రీయ పదార్థం కలిగి నీరు తేలికగా ఇంకిపోయే గుణం కలిగి ఉండాలి ఉప్పు గల మురుగునీరు పోనటువంటి మరియు సముద్ర తీర ఇసుక నేలలు పనికిరావు ఈ పంటకు 22 నుండి 33 సెంటీగ్రేట్ ఉష్ణోగ్రత మిక్కిలి అనుకూలం సూర్య రష్మి రోజుకి ఐదు గంటలు ఉండాలి గాలిలో తేమ 60% కంటే ఎక్కువ ఉండాలి ఆయిల్ పామ్ ఎక్కువ దిగుబడి ఇచ్చుటకు సమృద్ధిగా సాగునీరు అవసరం వేసవికాలంలో కూడా పుష్కలంగా నీరు అందించే బోరు బావులు కింద సాగు చేయడం మేలు మూడు సంవత్సరాలు పైబడిన చెట్లకు వర్షాకాలంలో సుమారు 100 నుండి 150 లీటర్లు శీతాకాలంలో 160 నుండి 170 లీటర్లు వేసవికాలంలో 200 నుండి 20065 లీటర్లు నీరు ప్రతిరోజు అందించాలి వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి వడగాల్పులు ఉంటే ప్రతిరోజు 300 నుండి 350 లీటర్లు నీరు అందించాలి ఒక ఎకరా వరి సాగుకు అవసరమయ్యే నీటితో మూడు నుండి నాలుగు ఎకరాల ఆయిల్ చేపట్టవచ్చు పూర్తిగా ఎదిగిన ఆయిల్ పాం చెట్టు 15 నుండి 18 మీటర్లు ఎత్త

# సింగరేణి చైర్మన్ కు ఓసి1 ఉద్యోగుల వినతి పత్రం



**అగ్నిధారన్యూస్ 8ఇంక్లైన్ కాలనీ :** సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ఇటీవలే నూతనంగా ఎన్నికైన డైరెక్టర్ ఆపరేషన్స్ యల్.వి. సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %% ప్లానింగ్) ఆర్జీ3 ఓసీ1 గనిసైట్ ఆఫీస్ కు విచ్చేసిన సందర్భంగా ఓసీ1 ఉద్యోగుల పక్షాన ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ పలు సమస్యలపై పరిష్కారం కోసం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మధ్య జరిగిన సంఘటనల దృష్ట్యా గనిలో పనిచేస్తుండగా అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం కోసం గని వద్దనే అంబులెన్స్ ఉండేలా ఏర్పాటు చేయించాలని, ఎప్పుడు సింగరేణిలో మొదటి స్థానంలో ఉండే ఓసి1 గనిలో టార్గెట్ కు మించి పని చేస్తున్నప్పటికీ ఇన్సెంటివ్ లేక ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ఇన్సెంటివ్ వచ్చేలా చర్యలు చేపట్టాలని, ఉద్యోగుల కొరతతో కష్టపడి పని చేస్తున్నప్పటికీ ప్లేడే పీహెచ్డీలలో ఎక్విప్మెంట్ ఐడీల్ ఉండకుండా, పనులలో ఎన్-1, ఎన్ /2 అడ్డంగా ఉంది కావున వాటిని వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని, దిగిపోయే కార్మికులకు వారి పదవి విరమణ రోజున వారికి రావలసిన అన్ని డబ్బులు, సిపిఆర్ఎంఎస్ కార్డుతో సహా ఇప్పించే ఏర్పాటు చేయాలని, 8వ కాలనీలో వారం రోజుల నుండి నీళ్ల సమస్య చాలా తీవ్రంగా ఉండి వేసవి కాలం రాకముందే నీటి కొరతతో రోజువారి నీటి సప్లై జరిగేలా చర్యలు చేపట్టాలని, ఓసి1 లోని అన్ని సెక్షన్ లో డిపార్ట్మెంట్లలో కార్మికుల భర్తీ లేక తీవ్రంగా పని ఒత్తిడితో పనిచేస్తున్న కారణంగా వెంటనే టెక్నీషియన్స్, జనరల్ మజ్దూర్స్ భర్తీకై చర్యలు తీసుకోవాలని, గత చలికాలంలో వార్మ్ కోట్స్ కొరత పేరుమీద చాలా మందికి వార్మకోట్స్ ఇవ్వలేదని, గతంలో వర్షాకాలంలో కూడా వాన కోట్లు ఇవ్వలేక దాట వేసనందుకు ఓసిలో పని చేస్తున్న అందరి ఉద్యోగులకు చలికోట్లు, వాన కోట్లు ఇవ్వాల్సిందిగా కోరారు, కొత్తగ్రేడర్లు, ట్యాంకర్లు వెంటనే కొత్తవి ఏర్పాటు చేయాలని, మొబైల్ రెస్ట్ షెల్టర్ లను వెంటనే ఏర్పాటు చేయించాలని, సెంటినరీకాలనీ నుంచి గోదావరిఖని రోడ్డులో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే రోడ్డు రిపేరు చేయించాలని లైట్స్ కూడా ఏర్పాటు చేయించాలని, వేసవికాలం సమీపిస్తుండడంతో ఎండలు బాగా కొడుతున్న తరుణంలో వెంటనే చల్లని నీరుకై ఫ్రిజ్ లు, కూలర్స్ వెంటనే ఏర్పాటు చేయించాలని, క్యాంటీన్లో సరాఫరా చేస్తున్న ఆహార పదార్థాల మెనును మెరుగుపరచాలని వినతి పత్రంలో విన్నవించారు. పెండింగ్ ఉన్న డైరెక్టర్ల నియామకాలను వెంటనే చేపట్టేందుకు కృషి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టిసి ఉపాధ్యక్షులు కోటా రవీందర్ రెడ్డి, ఎన్ శ్రీనివాసరావు, కొలిపాక సారయ్య, సదానందం, ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, దామోదర్ రావు కాంతాల కిషన్ రెడ్డి, సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పిల్లలను వ్యాపారవేత్తలుగా మార్చాలి

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** రామగుండం రిజియన్ లో పర్యటిస్తున్న సింగరేణి సి% ఎండి బలరాం నాయక్ ని గురువారం రోజున స్థానిక ఓసిపీ 3 కృషి భవన్లో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ఉపాధ్యక్షులు రేణికుంట్ల నరేంద్ర లు కలిసి గొదావరిఖనిలోని పలు ప్రధాన సమస్యలను పరిష్కరించాలని బాలరాంకి వినతి పత్రం అందజేశారుఅనం తరం మద్దెల దినేష్ మాట్లాడుతు ..తెలంగాణ రాష్ట్రానికి గుండె కాయలాంటిది అతి పెద్ద మన సింగరేణి సంస్థ, అందులో భాగంగా అర్జీ -1 కూడా పెద్ద డివిజన్,ఇండస్ట్రీయల్ ఏరియా అయినప్పటికీ నిరుద్యోగం మాత్రం గోదావరిఖనిలో విలయ తాండవం చేస్తుందని కావున సింగరేణి సంస్థ ద్వారా అర్జి-1 ఏరియా లో సింగరేణి సంస్థకు అనుబంధంగా అనుబంధం పరిశ్రమలు ఏర్పాటు చేసి మాజి కార్మికుల ప్రస్తుతం పని చేస్తున్న కార్మికుల, భూనిర్వాసిత పిల్లలను వ్యాపారవెత్తలుగా తీర్చి దిద్దాలని కొరమన్నారు.అదే విధంగా మారుతున్న కాలానికి అనుగుణంగా సింగరేణిలో సింగరేణి సంస్థ ద్వారా నిర్వహిస్తున్న సింగరేణి పాఠశాలలను అప్ గ్రేడ్ చేయాల్సిందని, కావున గోదావరిఖని సింగరేణి సెక్టర్ - 1 పాఠశాల ను సి బి ఎస్ ఈ పాఠశాలగా మార్చాల్సిన అవసరం ఉందని,.ఓపన్ కాస్ట్-3,5 భారీ బ్లాస్టింగ్ల తో రోజు మధ్యాహ్నం 03:30 గంటల నుండి 04:00 గంటల వరకు భూకంపాన్ని తలపించే విధంగా బ్లాస్టింగ్లు జరుగుతున్న సందర్భంగా దుమ్ము ధూళితో రోగాల భారినపడుతున్నామని పొమ్మనలేక పోడుతున్నారని అందులో భాగంగా 33వ డివిజన్ ఓసిపి-5 ప్రభావిత డివిజన్ ఆయినప్పటికి మా డివిజన్ ను సింగరేణి యాజమాన్యమే దత్తత తీసుకుని డివిజన్ లో రోడ్లు, పార్కులు, మంచినీటి సౌకర్యం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం,ఓపెన్ జీమ్, మరియు బోరింగ్లు, సోలార్ లైట్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, ఆర్వో వాటర్ ప్లాంట్ల మంజురు చేసి అభివృద్ధి చేయాలని, సింగరేణి కార్మికుల % మాజి కార్మికుల పిల్లలు ఉన్నత చదువులు చదువుకొని కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ కొలువుల కోసం పోటీ పడుతున్న తరుణంలో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి శిక్షణ కేంద్రాలలో ఆర్థికంగా నష్టపోతున్నారని కావున సింగరేణి ఆధ్వర్యంలో గోదావరిఖనిలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేసి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉపయోగ పడేవిధంగా చూడాలని వారికి సూచించమన్నారు .గోదావరిఖనిలోని హిందూ స్మశాన వాటికను సింగరేణి దత్తత తీసుకోని స్మశానంలో కనీస మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అదే విధంగా ఎవరైనా దురుదృష్టవశాత్తు మరణిస్తే సింగరేణి ద్వారనె ఉచిత దహన సంస్కారాలు నిర్వహించాలని కొరమన్నారు.ముఖ్యంగ సింగరేణిలో గత కోనేళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు పార్మనెంట్ కార్మికులతో సమానంగా పని చేస్తున్న వారికి హైపవర్ వేతనాలు అమలు చేయాలని వారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. పై విషయాలను అన్నిటి పై సాను కూలంగా స్పందించి ప్రతి సమస్యను ఒకొక్కటిగా పరిష్కరిస్తామని ముందుగా సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేద్దాం అని హామీ ఇచ్చారాని దినేష్ తెలిపారు.

# శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహ పూజలు



**అగ్నిధార న్యూస్ కొత్తకోట వనపర్తి జిల్లా:** గురువారం కొత్తకోట పట్టణంలో శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఊరేగింపు, కళశంపూజలలో పాల్గొన్న వనపర్తి ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్. శ్రీకృష్ణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవాలయము ఉత్సవ విగ్రహం కలశములను కొత్తకోట పట్టణంలోని రాఘవేంద్ర టెంపుల్ దగ్గర నుండి నూతన దేవాలయంకు తీసుకువచ్చే సన్నాహాల్లో భారీ ఎత్తున ఊరేగింపు గా మేళ తాళాలతో, భజనలు, చిన్నారుల, మహిళల కోలాటాలతో, శ్రీకృష్ణ ఆలయానికి బయలుదేరిన భక్తులు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, ఊరి పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వార్థం లేని నాయకుడు రేవంత్ రెడ్డి

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ




**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** గతపాలకుల శంకుస్థాపనలకు 22 కోట్ల నిధులు మంజూరు చేయడం అంటే స్వార్థంలేకుండా అభివృద్దే ప్రధానలక్ష్యంగా ఎంచుకున్న స్వార్థం లేని నాయకుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు బి కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తికి జీవో నెంబర్ 1 ఎమ్ ఎస్ జీవో ద్వారా ఐటీ టవర్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 22 కోట్లు మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయం గత ప్రభుత్వం ఎన్నికలస్టంట్గా వనపర్తి నాగవరంలో నిధులు మంజూరు చేయకుండా హడావుడిగా శంకుస్థాపన చేశారు అయినా కూడా ఎలాంటి స్వార్థం లేకుండా గత ప్రభుత్వం చేసినటువంటి కార్యక్రమం రాష్ట్రం గత పాలకుల నిర్వాకం వల్ల లక్షల కోట్లు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఆర్థిక ఇబ్బందులు ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన చదువుకున్న వనపర్తి కొరకు వనపర్తి ప్రజలకుబహుమానంగా ఎలాంటి స్వార్థం లేకుండా 22 కోట్లు మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయము వారికి హృదయపూర్వకంగా వనపర్తి ప్రజల తరఫున ధన్యవాదాలు ఐటీ టవర్ నిర్మాణం వల్ల అనేకమంది స్థానిక యువతకు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రి విదేశాలకు వెళ్లి అనేక కంపెనీలతో 50 వేల కోట్లు తో ఒప్పందం కుదుర్చుకున్నారు కంపెనీలు హైదరాబాద్ నగరము తోనే కాకుండా వనపర్తి లాంటి ద్వితీయ పట్టణాల్లో కూడా ఇలాంటి ఐటీ టవర్ రావడం వల్ల అనేక మంది యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి రాష్ట్రానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి వనపర్తి ప్రజలపై ప్రేమతో నిధులు మంజూరు చేయడం దానికోసం కృషి చేసిన తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు ఆయన తెలిపారు.

# వనపర్తి కార్టూనిస్ట్ కు సన్మానం



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** జీ వి ఆర్ కల్చరల్ పౌండేషన్ హైదరాబాద్, హాస్యానందం మాస పత్రిక సంయుక్తంగా గత నెలలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర స్థాయి కార్టూన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో.వనపర్తి పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు కొండకింది శేషిరెడ్డి పాల్గొని విజేతగా నిలిచి క్యాష్అవార్డునుగెలుచుకున్నరు. ప్రభుత్వ పాఠశాలలలోని విద్యను కీర్తిస్తూ వేసిన కార్టూనులు ఈ పోటీలలో ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. శ్రీత్యాగరాయ గాన సభ హైదరాబాద్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యాక్రమంలో నగదు పురస్కారం, జ్ఞాపిక కె వి రమణాచారి చేతులమీదుగా అందుకొన్నట్లు ఆయన తెలిపారు. వనపర్తికి చెందిన కళాకారుడు ఈ సన్మానం గర్వించదగిన విషయం అని శేషిరెడ్డిని సాహితీ కళావేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడు ఉపాధ్యాయులు భైరోజు చంద్రశేఖర్, సేక్యానాయక్ , విజయభాస్కర్ రెడ్డి, బౌద్ధారెడ్డి, రాములు, డా. శ్యాంసుందర్, కురుమూర్తి, బక్కన్న, ఆయనను అభినందించి సన్మానించారు.

# గ్రామస్తుల నిరసన - భారీగా ట్రాఫిక్




**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండల కేంద్రం నుండి ముత్తారం మండలంలోని సీతంపల్లి , రంగయ్యపల్లి , ఖమ్మం పల్లి గ్రామాల మీదుగా భూపాలపల్లి జిల్లాలోని మల్హర్ రావు (తాడిచెర్ల) మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి నిత్యం వాహనదారులు ప్రయాణించే రద్దీ మార్గంలో బాధిత గ్రామస్తులు కలిసి సీతంపల్లి వద్ద ప్రధాన రహదారిపై నిరసన తెలియజేయడంతో భారీగా ఇసుక వాహనాలు నిలిచిపోయాయి. స్థానికులు గురువారం ఇసుక లారీలను ఆపి నిరసన తెలుపుతూ ఖమ్మంపల్లి , జిల్లాల పల్లి ఇసుక క్వారీల నుండి ఇసుక తరిలించే లారీ లు భారీగా నడవడం వల్ల దుమ్ముతో నరకం అనుభవిస్తున్నామని రోజుకు 100 ల సంఖ్యలో లారీలు నడుస్తున్న రోడ్డుకు నీళ్లు చల్లడం లేదని వాపోయారు. తరచూ ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నామని బాధిత గ్రామాల ప్రజలు , వాహనదారులు తెలియజేశారు.

# ఐటీ టవర్ ఇచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం

**మంది పనులకు మంగళ హారతులు పడుతున్న కాంగ్రెస్**

**నందిమల్ల అశోక్ బి ఆర్ ఎస్ మీడియా కన్వీనర్**

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లా కేంద్రంలో 250 మంది ఐ.టి నిపుణులు పని చేసేవిధంగా ఎంతో మంది యువతను నైపుణ్యం కలిగిన మేధావులుగా తయారు చేయడానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అహర్నిశలు కృషి చేసి సాక్షాత్తు ఐ.టి శాఖ మంత్రి కె.టి. ఆర్ ని ఒప్పించి నాగవరం శివారు సర్వే నం 167 నందు 2.00 ఎకరాల భూమిని కేటాయించి 22కోట్ల రూపాయలు మంజూరు చేయించి తేది29.09.2023రోజు కె.టి.ఆర్తో శంకుస్థాపన చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసు అన్న విషయం మర్చి కాంగ్రెస్ ప్రణాళిక బోర్డు చైర్మన్ ఎం.ఎల్.ఏ కొత్తగా మేము ఐ.టి టవర్ మంజూరు చేయించినామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది.ఐ.టి.టవర్ శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేసి ఆ ప్రాంత%శీ%లో మాజీ మంత్రి ప్రయోజనాల కోసం ఐ.టి టవర్ మంజూరు చేశారని ఈ ప్రాజెక్టును నిలిపివేస్తామని నానా యాగీ చేసిన ఏం.ఎల్.ఏ యాధావిధిగా మంజూరు అయిన ఐ.టి టవర్ నా కృషి అని ప్రకటించుకోవడం అశ్చర్యంగా ఉంది. మంజూరు చేసిన పథకాలు కాకుండా కొత్తగా అభివృద్ధి సాధించి చెప్పుకుంటే హర్శిస్తారని హితవు చెబుతూ సంతోషం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సాధించిన I.T.టవర్ నిలబెట్టిందుకు ప్రజల తరపున హర్షం వ్యక్తం చేస్తున్నాము అదేవిధంగా పట్టణ నడిబొడ్డులో ఉన్న పాలిటెక్నిక్ దురస్తే కోసం అనాడు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంజూరు చేయించిన నిధులు ,పాలిటెక్నిక్ హాస్టల్ నిర్మాణాల కోసం మంజూరు చేయించిన నిధులు కూడా తీసుకొచ్చి పునః నిర్మాణం చేస్తే సంతోషిస్తాం. ఇకనైనా అభివృద్ధిని అగ్రభాగములో నిలిపిన నిరంజన్ రెడ్డి మీద నిందలు మాని అభివృద్ధిలో పోటీపడితే ప్రజలు హర్షిస్తారు.




# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగరాలి





**బిజెపితో పార్టీతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్న బిఆర్ఎస్ పార్టీ.**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి.**

**బైకు ర్యాలీలో పాల్గొన్న పట్టభద్రులు.**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.**

**అగ్నిధారన్యూస్ ( కరీంనగర్ జిల్లా ) :** ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విజ్ఞప్తి చేశారు.

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ స్థానమని, రాజకీయ కురువృద్ధుడు, పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్న జీవన్ రెడ్డిని గెలిపించిన విధంగానే పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న, వుట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత పదేళ్లలో పట్టభద్రులు నిరుద్యోగులు, ఉద్యోగులను బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలా మోసం చేసిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. పోటీ పరీక్షల పేపర్ లీక్ చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని, పాన్ షాపులు, జిరాక్స్ సెంటర్లలో పోటీ పరీక్షల పేపర్లు అమ్మిన దౌర్భాగ్య పాలన జరిగిందని గుర్తు చేశారు. బిజెపి పార్టీతో బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని పార్లమెంట్ ఎన్నికల్లో అమ్ముడుపోయినట్లు మరోసారి అమ్ముడు పోవడానికి సిద్ధమైందన్నారు. పదేళ్లలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు లేవని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేసి, క్రమం తప్పకుండా ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికలను మొదలుకొని స్థానిక సంస్థల ఎన్నికల వరకు రాష్ట్రంలో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండానే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, పుల్కం నరసయ్య, మాజీ వైస్ ఎంపీపీ రాజగోపాల్ రెడ్డి, వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్, తోట సంధ్యా కరుణాకర్, దుబ్బాసి బుచ్చయ్య, బుర్గు గంగన్న, కర్ర విద్యాసాగర్ రెడ్డి,దోర్నాల శ్రీనివాసరెడ్డి, సత్తు కనుకయ్య, పడ్నాల రాజన్న, చక్రపాణి,అట్ల శేఖర్ రెడ్డి, రోహిత్ రెడ్డి, మల్లేశం చందు, మధు, శంకరయ్య, మ్యాక వినోద్,తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాట నెరవేర్చిన ఎమ్మెల్యే





**మైనారిటీ సంక్షేమానికి కృషి చేస్తా.**

**ఖబ్రస్తాన్ నిర్మాణానికి భూమి కేటాయింపు..**

**ముస్లింలకు ఇచ్చిన మాట నెరవేర్చిన శాసనసభ్యులు**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.**



**అగ్నిధారన్యూస్ ( పెద్దపల్లి టౌన్ ) :** పెద్దపల్లి పట్టణంలోని ఫారన్ మసీద్ లో గురువారం ముస్లింలు మత పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..

గతంలో ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన మాట ప్రకారం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామ శివారులో ఖబ్రస్తాన్ (స్మశానవాటిక) నిర్మాణం కోసం ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత భూమి కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఖబ్రస్థాన్ కు రెండు ఎకరాల భూమి మంజూరు అయ్యిందని ప్రకటించారు. అధికారులతో మాట్లాడు ముస్లింల కోరిక నెరవేర్చానని అన్నారు..గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెద్దపల్లి ముస్లిం మైనార్టీలు ఖబ్రస్థాన్, షాదీ ఖానా, డిగ్రీ కళాశాల, బైపాస్ రోడ్డు, బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రజల కోరిక, అవసరాలకు అనుగుణంగా పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఖబ్రస్తాన్, పెద్దపల్లి పట్టణంలో బస్ డిపో మంజూరు చేయించడం జరిగిందని, మార్చి తర్వాత పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అలాగే బైపాస్ రోడ్డు టెండర్లు పూర్తి అయ్యాయని, మే మొదటి వారంలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఖాబ్రస్థాన్ కోసం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామ శివారులోని 1072 సర్వే నెంబర్ లో రెండు ఎకరాల స్థలం ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే మంత్రిమండలి ఆమోదంతో మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. అలాగే షాదీ ఖానా కోసం పది నుండి 15 గుంటల స్థలం కేటాయించే ప్రయత్నం చేస్తున్నామని, డిగ్రీ కళాశాల నిర్మాణానికి సైతం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు ముస్లిం మైనారిటీ నాయకులు, మత పెద్దలు ఎమ్మెల్యే విజయ రమణారావుని పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పై కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప,మున్నా భాయ్,ఎంఏ హై జావిద్,ఎం ఏ ఖలీల్,ఆరిఫ్ సయ్యద్ మస్రత్,షాకీర్,ఎంఏ మొయిద్,ఇంతియాజ్ ఖాన్,అంజద్ అలీ,ఎండి నాజీమ్,షేక్ అజ్గర్ ఎండి సాజిత్ ఎండి మసూద్ ఎండి కాజా పాషా, అస్లాం,ఎండి ముస్తాక్ జహీర్ అబ్బు రహీముద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూతగడ్డ సంపత్, కలవేన మహేందర్, బొడ్డుపెల్లి శ్రీనివాస్ కాంగ్రెస్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన డప్పు పెద్దయ్య గత ఐదు రోజుల క్రితం అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది. గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కెంచ హైమావతి రమేష్, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘు రాములు, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాజు, మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య, మాజీ వార్డ్ మెంబర్స్ విష్ణు, పోలే ఎల్లయ్య, యాదయ్య, ఎండి జహంగీర్, ఈదన్న, రాములు, అసత్, విష్ణు, కృష్ణయ్య, పాండురంగయ్య, తోట శ్రీనివాస్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ద్వారా అండగా ఉంటాం

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య గౌడ్,భూపతి రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రంలో రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు కాలిపోయి నష్టపోయిన కొమ్ము లక్ష్మమ్మ కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్ , భూపతి రెడ్డి వారి నివాసానికి చేరుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నుండి అన్ని విధాలుగా అండగా ఉంటాం అన్నారు.అనంతరం బాధిత కుటుంబానికి వెంకటయ్య గౌడ్ 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తానని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, కొయ్యల పుల్లయ్య, గుద్దటి కిష్టాలు, దాసరి మహేష్, గంగపు అంజి, మారేపల్లి శ్రీను, సిమ్ముల తిరుపతిరెడ్డి, కృష్ణయ్య, చంద్రయ్య, సత్యం, ఉడుత పరమేష్, భరత్ గౌడ్, గడుసు రాజేష్,గంగపు ప్రశాంత్ పాల్గొనడం జరిగింది

# సకాలంలో పూర్తి చేయాలి



**విద్యుత్ శాఖ పై సమీక్ష సమావేశం.**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, ఫిబ్రవరి-13:** జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ సరఫరా పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యుత్ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చేపట్టిన విద్యుత్ సరఫరా పనులను 3 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 266 అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సరఫరా పనులు పూర్తి చేశామని, పెండింగ్ ఉన్న 47 అంగన్వాడి కేంద్రాల పనులు 3 రోజులలో పూర్తి కావాలని అన్నారు. జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న మరో 26 అంగన్వాడి కేంద్రాలకు ప్రత్యేకంగా లైన్ వేసి విద్యుత్ సరఫరా కల్పించాలని, ఈ పనులను వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణంలోని చందంపల్లి, రాంపల్లి లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ సరఫరా పనులు వారం రోజుల వ్యవధిలో పూర్తి చేసి ప్రతి ఇంటికి విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ పెద్దపల్లి మాధవరావు, మంథని డీఈ ప్రభాకర్, పెద్దపల్లి డిఈ తిరుపతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవ్యాధి శాపం, పాపం ద్వారా రాదు

**కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం**

**తొందరగా గుర్తించి చికిత్స తీసుకుంటే అంగవైకల్యం రాదు -**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి.**





**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి జిల్లా:** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా మహాత్మా గాంధీ వర్ధంతి రోజ నైనా జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు అవగాహన పక్షోత్సవాలు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో పి హెచ్ సి ముత్తారంలో కుష్టువ్యాధి అవగాహన పక్షోత్సవాల చివరి రోజు కార్యక్రమను నిర్వహించారు. ఈ సందర్భంగా పి హెచ్ సి పరిధిలోని కుష్టు వ్యాధిగ్రస్తులకు చెద్దర్లు, బెడ్ షీట్స్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధిపై హాజరైన ప్రజలకు అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి అనేది సామాన్యమైన అంటువ్యాధి అన్నారు. ఇది బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నయం అవుతుంది అని తెలిపారు. ఈ వ్యాధి మైకో బాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి అన్నారు. వ్యాధిని త్వరగా గుర్తించినట్లైతే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చు నన్ను సూచించారు. ఈ వ్యాధి యొక్క లక్షణాలు చర్మం పైన స్పర్శ లేనటువంటి రాగి రంగులో లేదా గోధుమ రంగులో పాలిపోయిన ,మొద్దు బారిన మచ్చలు ఉంటాయన్నారు. ఇవి ఉన్నట్లయితే అనుమానించి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సంప్రదించాలని అన్నారు. ఈ వ్యాధి శాప, పాప ద్వారా రాదు వంశ పారంపర్యంగా కూడా రాదు అని అన్నారు. 2027 నాటికి కుష్టు వ్యాధి రహిత భారత దేశంగా ఏర్పరచడం కోసం ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమ%శీ%లో లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి ఇతర ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ కిరణ్ కుమార్ పి.హెచ్. సి. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమరేందర్ రావు, డిపిఎమ్ఓలు సువార్త, రమేష్, దేవి సింగ్ పీహెచ్సీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ప్రీ పబ్లిక్ పరీక్షలకు ఓఎంఆర్ షీట్లు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి వార్షిక పరీక్షల్లో కీలక మార్పు తీసుకురానున్నారు. అదేంటంటే.. పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రంలో వివరాలను నింపడం నుంచి తదితర అంశాలను కొత్తగా చేర్చనున్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల్లోనే నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రీ ఫైనల్ పరీక్షలు మార్చి 6 నుంచి మార్చి 15వ తేదీ వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షల్లో టెన్త్ విద్యార్థులందరికీ ఓఎంఆర్ పత్రాలను అందించనున్నారు.విద్యార్థులకు అందించే ఈ ఓఎమ్ఆర్ పత్రాల్లో ప్రతి విద్యార్థి తనకు ఇచ్చిన ఆన్సర్ బుక్‌లెట్ సంఖ్యను రాయాల్సి ఉంటుంది. అలాగే దానిపై సంతకం కూడా చేయాలి. విద్యార్థికి సంబంధించిన ఇతర వివరాలు కూడా అందులో ముందుగానే ముద్రించి ఉంటాయి. వాటిని విద్యార్థులు సరిచూసుకోవాలి. వివరాల్లో తప్పులున్నా.. ఆ ఓఎంఆర్ తనది కాకపోయినా.. విద్యార్థులు వెంటనే ఇన్విజిలేటర్‌కు చెప్పాల్సి ఉంటుంది. అలాగే వారిచ్చే ఇతర నామినల్ రోల్ పత్రంలో సరైన వివరాలను రాయాల్సి ఉంటుంది.ఇక ఈ పరీక్షలు ముగిసిన తర్వాత మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల్లో ప్రతిరోజూ ఓఎంఆర్ పత్రాలను విద్యార్థులకు అందిస్తారు. నేరుగా పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రాలను ఇవ్వడం వల్ల విద్యార్థులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉంది. అందువల్ల కొందరు విద్యార్థులు తప్పులు చేసే అవకాశం ఉంది. మరికొందరికి సమయం వృథా అయ్యే ఛాన్స్ ఉంది. దీన్ని నివారించేందుకు ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. దీనివల్ల విద్యార్థులకు కొంత సాధన అవుతుందని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి పేర్కొన్నారు. అలాగే గత ఏడాది వరకు 4 పేజీల మెయిన్ బుక్‌లెట్ తొలుత జారీ చేసి.. అది సరిపోకపోతే అదనపు షీట్లను ఇచ్చేవారు. దీంతో అదనపు షీట్ల సంఖ్యను కూడా ఓఎంఆర్ పత్రంపై రాసేవారు. అయితే ఈసారి మాత్రం ఇంటర్మీడియట్ తరహాలో 24 పేజీల బుక్‌లెట్‌ను పదో తరగతి విద్యార్థులకు కూడా ఇస్తున్నారు. దీనివల్ల బుక్‌లెట్‌పై అదనపు పత్రాల సంఖ్య రాయవల్సిన అవసరం ఉండదు. ఇలాంటి మార్పులన్నింటి దృష్ట్యా ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని విద్యాశాఖ భావిస్తుంది

## చిరు పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

**హైదరాబాద్ :** పరిశ్రమలు స్థాపించి పలువురికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో తపిస్తున్న వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ప్రోత్సహిస్తున్నట్లు జాతీయ సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల సమాఖ్య డైరెక్టర్ జనరల్ స్వరూప అన్నారు. యూసఫ్ గూడా లోని ఎం ఎస్ ఎం ఈ లో పి ఎల్ బి అవుట్ రిచ్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్వరూప హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆధునిక సాంకేతిక పద్ధతిలో మానవాళికి అవసరమైన ఉత్పత్తులను తయారు చేసేందుకు ముందుకు వచ్చి శిక్షణ పూర్తి చేసుకున్న యువ పారిశ్రామి వ్యక్తులకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనమని అన్నారు. తమ సంస్థ సీఈవో అశోక్ చంద్ర ప్రోత్సాహంతో సుమారు 600 కోట్ల మేరా రుణాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు చెప్పారు. కేవలం ఎమ్మిూ లోనే 100 కోట్ల రుణాలను మంజూరు చేశామని తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలకు ఆర్థిక తోడ్పాటు నందించి వారి అభివృద్ధిలో భాగం కావాలన్నదే తమ బ్యాంకు లక్ష్యమని చెప్పారు.

## న్యాయమూర్తిపై చెప్పులు విసిరిన నిందితుడు

## చితకబాదిన న్యాయవాదులు

రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా తొమ్మిదవ అదనపు న్యాయమూర్తిపై చెప్పు విసిరిన ఖరం సింగ్ అనే వ్యక్తి నీ కోర్టు ఆవరణలోనే న్యాయవాదులు చితకబాదారు. జగదిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్మ్స్ ఆక్ట్ కేసులో శిక్ష పడటం తో న్యాయమూర్తిపై కోపం పెంచుకుని ఖర0 సింగ్ కోర్టు హాల్ లోని దాడికి దిగాడు. న్యాయమూర్తి పై దాడికి దిగటం తో పోలీసులు నిందితున్ని అక్కడ నుండి తీసుకుని వెళ్లి ప్రయత్నం చేయటం తో న్యాయవాదులు అడ్డుకుని ఆందోళన చేశారు. పోలీస్ లకి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.

## రోడ్డు ప్రమాదంలో మైనర్ బాలిక మృతి

## సీసీ ఫూటేజ్ విడుదల చేసిన పోలీసులు

**రంగారెడ్డి :** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసాపేట్ మెట్రో సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదానికి సంబంధించి సీసీటీవీ వీడియోలను విడుదల చేశారు పోలీసులు. మమత బైక్ పై వెళ్తుండగా లారీ ఢీకొనడంతోనే మృతి చెందిందని కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు వెల్లడించారు. మమత ఉద్యోగం చేస్తున్న కార్యాలయానికి సంబంధించిన యజమాని మైనర్ బాలికలకు మద్యం అలవాటు చేసి కార్లలో తిప్పుతున్న వీడియోలు వైరల్ గా మారడంతో దీనిపైన పోలీసులు స్పందించారు. వాటి పైన కూడా సమగ్ర విచారణ జరిపించి నిర్ధారణ అయితే ఓనర్ పైన చర్యలు చేపడతామని ఏసిపి తెలియజేశారు. మమత మృతి పైన తమకు అనుమానాలు ఉన్నాయని ఇప్పటికే తల్లి ఆరోపించింది. ఈ ఘటన పైన బీజేపీ, జనసేన పార్టీ నేతలు కుటుంబాన్ని పరామర్శించి సమగ్ర విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని వారు సైతం డిమాండ్ చేశారు.

## బావిలో పడి వ్యక్తి మృతి

**చాగలమర్రి :** చాగలమర్రి లోని కూలూరు రస్తాలో ఉన్న వ్యవసాయ బావిలో పడి బాలు అలియాస్ అబ్దుల్లా (34) అనే వ్యక్తి మరణించాడు. అబ్దుల్లా స్థానిక విద్యుత్ కేంద్రంలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. గత కొద్ది రోజులుగా భార్య తనతో గొడవ పడి పుట్టింటికి వెళ్లి కాపురానికి తిరిగి రాలేదని మనస్థాపానికి గురైనాడు. బుధవారం మధ్యాహ్నం మోటార్ సైకిల్ లో కూలూరు రస్తా లోని వ్యవసాయ బావి వద్దకు వెళ్లి మద్యాన్ని సేవించి జీవితంపై విరక్తి చెంది బావిలో దూకి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న చాగలమరి ఏ ఎస్ ఐ నబీరసుల్ తన సిబ్బందితో బావి వద్దకు చేరుకొని బావిలో పడ్డ అబ్దుల్లాను బయటకు తీయడం జరిగింది. బావిలో పడి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కుటుంబీకులు సంఘటన స్థలానికి చేరుకొని బోరు న విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కళ్ళు మండుతున్నాయి...!

## ఊపిరి ఆడడం లేదు...!

**భద్రాద్రి కొత్తగూడెం :** సింగరేణి ఉపరితల గనుల బొగ్గుచూర, బి టి పి ఎస్ బూడిద వలన మణుగూరు మండలంలో గాలి విపరీతంగా కాలుష్యమైంది వాతావరణంలో కాలుష్యం విస్తృతంగా ఆవరించింది విపరీతమైన కాలుష్యం వలన వృద్ధులకు పిల్లలకు అనారోగ్యంతో బాధపడుతున్నారు వారికి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరిగింది తీవ్ర కాలుష్యం కారణంగా కళ్ళు మండుతున్నాయి విపరీతంగా పొగ కారణంగా ప్రజలకు ఊపిరావడం లేదు. మణుగూరు ఉపరితల గనుల నుండి భద్రాద్రి పవర్ ప్లాంట్ రోజుకు 16,000 టన్నుల బొగ్గును సరఫరా చేస్తున్నారు. మల్లె పెల్లి ఓసి నుండి బిటి పి ఎస్ రహదారులు వెంబడి నిత్యం 261 బొగ్గు లారీలు విపరీతమైన వేగంతో బిటి పి ఎస్ వారికి లారీలు నడుపుతూ దుమ్ము ధూళితో వెనక వచ్చే వాహనదారులకు కనపడక యాక్సిడెంట్లు అవుతున్నాయి. బొగ్గుచూర దుమ్ము గాలి లో కలుస్తుంది ప్రధాన రహదారి ఇరువైపు ల ఉన్న పచ్చని చెట్లు నల్లగా మారిపోయాయి పచ్చదనం లేక పకృతి విలవిల ఆడుతుంది సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 10:00 వరకు విపరీతమైన దుమ్ము బోగ్గుచూర గాలిలో కలుస్తుంది వాతావరణం లో కలవడం వలన సాయంత్రం వేళలో ఆ రహదారిపై ప్రయాణించాలంటే ప్రయాణికులకు ఆయా ప్రాంతాల ప్రజలకు ఊపిరాడకుండా అవుతుంది దట్టంగా గాలిలో ఉన్న కాలుష్యం కారణంగా ఎదుటి గా వచ్చే వాహనం కూడా కనిపించడం లేదు దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రధానంగా గాంధీనగర్ కాళీమాత ఏరియా భగత్ సింగ్ నగర్ శేషగిరి నగర్ రాజుపేట బాపన కుంట తదితర ప్రాంతాలలో ప్రజలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు

# సమర్థవంతంగా వినియోగించాలి

**42 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి.**

**డయాలసిస్ యూనిట్ నిర్వహణకు అవసరమైన పనులు చేపట్టాలి.**

**42 పడకల ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, ఫిబ్రవరి -13:ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా చేపట్టిన 42 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తయిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం చేపట్టిన 42 పడకల ఆసుపత్రి



భవనాన్ని తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..జిల్లాలో ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి ప్రాంగణంలో మరో 42 పడకల ఏర్పాటు చేసేలా భవనాన్ని నిర్మించామని, వీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా ఆసుపత్రి యంత్రాంగం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

నూతన భవనంలోకి డయాలసిస్ యూనిట్ తరలింపు కోసం అదనపు స్పేస్ అవసరం పడుతుందని, దీనికోసం చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత నిర్మాణ ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ వాసుదేవ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు పార్టీల మధ్య కులగణన చిచ్చు

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికార-విపక్షాల మధ్య కులగణన సర్వేపై మాటల యుద్ధం కంటిన్యూ అవుతోంది. బీఆర్ఎస్ కీలక నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్. విపక్ష నేతలు ఆరోపిస్తున్నట్లుగా కులగణనపై తాము చేస్తున్నది రీసర్వే కాదని కుండబద్దలు కొట్టేశారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు రోల్ మాడల్‌గా, మార్గదర్శకంగా సమగ్ర కుటుంబ సర్వే నిలిచిందన్నారు. కొంతమంది తమ సమాచారాన్ని ఇవ్వలేక పోవడంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరోసారి గడువు ఇచ్చినట్టు చెప్పారు. ఈ క్రమంలో 3 శాతానికి పైగా ప్రజలు తమ సమాచారాన్ని ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసిన సందర్భంలో వారికి అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దాని తర్వాత మార్చి మొదటివారంలో కేబినెట్ సమావేశం తర్వాత ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.దీనిపై బీఆర్ఎస్ నేతలు మాట్లాడినట్లుగా ఇదేమీ రీసర్వే కాదన్నారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 42 శాతం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌కై ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేస్తామని మనసులోని మాట బయటపెట్టారు.బీఆర్ఎస్ అగ్ర నాయకత్వం సర్వే పాల్గొనకుండా ఆపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు సదరు మంత్రి. కులగణనపై రీసర్వే చేస్తే తాము పాల్గొంటామని కేటీఆర్ చెప్పిన మాటలను ప్రస్తావించారు. బీఆర్ఎస్ అగ్ర నాయకులు సర్వేలో పాల్గొని తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. సమగ్ర కుటుంబ సర్వేని బీఆర్ఎస్ ఎందుకు బయట పెట్టలేదని ప్రశ్నించారు మంత్రి పొన్నం.కారు పార్టీలో మూడు పదవులు బీసీకి కేటాయించే విధంగా ఎమ్మెల్సీ కవిత చర్యలు తీసుకోవాలన్నారు. కవితక్క మూడు పదవులను బీసీలకు కేటాయించేలా






కరీంనగర్ నుండే ఉద్యమం చేస్తే బాగుంటుందని వెల్లడించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన మీద దుష్ప్రచారం చేయాలని విపక్షాలు చూస్తున్నాయని మండపడ్డారుబీజేపీ వ్యాపారస్తుల పార్టీ, కులగణన, బీసీ, ఎస్సి రిజర్వేషన్లు జరగడం వారికి ఇష్టం లేదని చురక వేశారు మంత్రి పొన్నం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. సర్వే తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయన్నారు. బలహీన వర్గాల మీద చిత్తశుద్ధి ఉంటే శాసనసభ ఈ బిల్లును అడ్డుకోవద్దని సూచన చేశారుకేంద్రమంత్రి బండి సంజయ్.. దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ అమలు చేసే విధంగా కృషి చేయాలన్నారు. సింపుల్ గా చెప్పాలంటే చరిత్రలో సామాజిక మార్పు కలిగించే నిర్ణయం ఇదేనని అన్నారు మంత్రి. ప్రజాస్వామ్యం మీద మీకు విశ్వాసం ఉంటే కచ్చితంగా సర్వేలో పాల్గొనాలని అన్నారు.రాజకీయ విమర్శల కోసమే బీసీ, ముస్లింల మీద విమర్శలు చేస్తున్న బీజేపీ నేతలు, ముస్లింలో పేద ప్రజలు చాన్నాళ్ల నుంచి బీసీల్లో ఉన్న విషయం మీకు తెలీదుగా అంటూ ప్రశ్నించారు మంత్రి పొన్నం. రేవంత్ సర్కార్ గడువు ఇచ్చిన నేపథ్యంలో విపక్షాలకు చెందిన కీలక నేతలు ఈ సర్వేలో పాల్గొంటారా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రభుత్వం నిర్ణయంపై కారు పార్టీ పెద్దల నుంచి ఎలాంటి సంకేతాలు వస్తాయో చూడాలి.

# బీఆర్ఎస్ పింక్ బుక్ రెడీ

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసుల గురించి తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్సీ కవిత .. కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. జనగాంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా పింక్ బుక్ లో అన్ని రాసుకుంటున్నామని.. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి చెల్లిస్తామన్నారు. లెక్కలు ఎలా రాయాలో మాకూ తెలుసు... మీ లెక్కలు తీస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రైతు డిక్లరేషన్ పై నిలదీస్తారని రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. సామాజిక మాధ్యమాల్లో చిన్న విమర్శ చేసినా సీఎం రేవంత్ భయపడుతున్నారు..పోస్టు చేసిన మరుసటి నాడే ఇంటికి పోలీసులు వచ్చి వేధిస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని పట్టుకొని రాహుల్ గాంధీ తిరుగుతారు... కానీ తెలంగాణ రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తారని .. కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా, మోసం అని విమర్శించారు. కేసీఆర్ హయాంలో గ్రామాల్లో నీళ్లు పారాయి.. నిధులు పారాయని గుర్తు చేశారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి భయపడి 2001 లో ఆఘమేఘాలపై దేవాదుల ప్రాజెక్టుకు చంద్రబాబు శంకుస్థాపన చేశారని.. కానీ ఉమ్మడి రాష్ట్రంలో ఆ ప్రాజెక్టు ముందుకు సాగలేదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ దేవాదుల ప్రాజెక్టు పనులను చేయించారన్నారు. 95 పూర్తయిన సమ్మక్క సారక్క బ్యారేజీ పనులను పూర్తి చేయలేని చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం అని కవిత విమర్శించారు. కేవలం 5 శాతం పనులను పూర్తి చేయలేని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వానిదని.. స్టేషన్ గణపూర్



ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదో చెప్పాలన్నారు. అవకాశవాదం కోసం కడియం శ్రీ హరి పార్టీ మారారని.. కడియం శ్రీహరిని ప్రజలు క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది. న్యాయ వ్యవస్థపై మాకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ కు అనుకూలమైన తీర్పు వస్తుందన్న నమ్మకముందని.. ఉప ఎన్నిక వస్తే అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తుందని ప్రకటించారు. రూ 2500 ఇవ్వకుండా, స్కూటీలు ఇవ్వకుండా ప్రభుత్వం మహిళలను వేధిస్తోందని.. కళ్యాణ లక్ష్మీ, కేసీఆర్ కిట్ లు మాయమయ్యాయన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి మానవత్వం లేదని.. కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఆడబిడ్డలను మోసం చేసిన మహమ్మారి కాంగ్రెస్ ప్రభుత్వం.. విదేశీ విద్యా స్కాలర్ షిప్ నిధులు కూడా విడుదల చేయని దౌర్భాగ్య పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ అబద్దాలను ప్రజల్లో ఎండగడుతామని.. తప్పకుండా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com